తెలంగాణ
TELANGANA MUCHATLU
ముచ్చట్లు
TELTEL/2023/88710
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక
వరంగల్ | గురువారం-17- జూలై - 2025 | సంపుటి : 3 | సంచిక : 51 | పేజీలు - 8 | వెల : రూ 5 | www.telanganamuchatlu.in

# ఆ విషయం చర్చకు రాలేదు

- బనకచర్ల ప్రాజెక్టు కడతామనే ప్రతిపాదన రాలేదన్న తెలంగాణ ముఖ్యమంత్రి
- అలాంటప్పుడు ఆపాలనే చర్చ కూడా ఉండదని వ్యాఖ్య
- కేంద్రం కేవలం నిర్వాహక పాత్ర పోషించిందన్న రేవంత్ రెడ్డి



హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

కేంద్ర జలశక్తి శాఖ మంత్రి అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో జరిగిన సమావేశం అనంతరం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఈ సమావేశంలో బనకచర్ల అంశంపై చర్చ జరగలేదని ఆయన స్పష్టం చేశారు.

2లో..



# కృష్ణా జలాలను చంద్రబాబు, జగన్ అక్రమంగా తరలించారు...

- బనకచర్లను ఒప్పుకోం: కోమటిరెడ్డి
- బనకచర్ల అంశం ఒకటే అజెండాగా పెడితే చర్చకు రాలేమని ఇప్పటికే స్పష్టం చేశామన్న కోమటిరెడ్డి
- కాళేశ్వరం కూలిపోతే ప్రపంచ వింత అవుతుందని ఎద్దేవా

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ ఆధ్వర్యంలో తెలుగు రాష్ట్రాల ముఖ్య మంత్రుల సమావేశం నేపథ్యంలో తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పందించారు. ఏపీ ప్రతిపాదిస్తున్న బనకచర్లను ఒప్పుకునే పరిస్థితే లేదని అన్నారు. గోదావరిబనకచర్ల ప్రాజెక్ట్ అంశం ఒక్కటే అజెండాగా పెడితే చర్చకు రాలేమని ఇప్పటికే కేంద్ర ప్రభుత్వానికి స్పష్టం చేశామని తెలిపారు.

2లో..



# తెలుగు రాష్ట్రాల జలవివాదాలపై కీలక అడుగు



- ఇరు రాష్ట్రాలు ఇచ్చి పుచ్చుకొనే ధోరణిలో చర్చలు
- శ్రీశైలం ప్రాజెక్టును కాపాడుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం
- గోదావరి బోర్డు తెలంగాణలో ఏర్పాటు చేసేలా నిర్ణయం

న్యూఢిల్లీ, (తెలంగాణ ముచ్చట్లు):
తెలుగు రాష్ట్రాల మధ్య జల వివాదాలపై నిపుణులతో కమిటీ ఏర్పాటు చేస్తామని కేంద్రం జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ స్పష్టం చేశారని ఆంధ్రప్రదేశ్ జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడిరచారు. ఈ కమిటీని సోమవారం లోపు ఏర్పాటు చేస్తామన్నారన్నారు. ఈ కమిటీలో కేంద్ర, రాష్ట్రాల నిపుణులు ఉంటారని చెప్పారన్నారు. బుధవారం న్యూఢిల్లీలో కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ అధ్యక్షతన తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం జరిగింది.

2లో..




# మూడురోజులు కొన్ని జిల్లాల్లో భారీ వర్షాలు

- హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరిక
- మోస్తరు నుంచి భారీ వర్షా లపై సూచనలు
- ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలంటున్న అధికారులు

2లో..



# జాగ్రత్త పడండి

- రేవంత్ సర్కార్‌కు కవిత సూచన!
- బీసీలు ప్రజాప్రతినిధులు అయ్యే వరకు తెలంగాణ జాగృతి పోరాటం చేస్తుంది

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

బుధవారం తన నివాసంలో యూపీఎఫ్ నాయకులు, 72కులాల ప్రతినిధులతో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత సమావేశం అయ్యారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. 25వేల మంది బీసీలు ప్రజాప్రతినిధులు అయ్యే వరకు తెలంగాణ జాగృతి పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. 25వేల పదవుల్లో సగం మంది మన ఆడబిడ్డలకే అవకాశం దక్కుతుందని అన్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తే ఇప్పటివరకు రాజకీయ అవకాశాలు దక్కని కులాలకు సబ్ కోటా కల్పించాలని డిమాండ్ చేశారు. సర్పంచులు, ఎంపీపీలుగా ఇప్పటి వరకు రాజకీయ అవకాశాలు దక్కని ఎన్నో కులాలు బీసీలలో ఉన్నాయని ఆమె గుర్తు చేశారు. బీసీ రిజర్వేషన్లు 42 శాతానికి పెంచడం ఎంత ముఖ్యమో.. రాజకీయ అవకాశాలు దక్కని వారికి పదవులు దక్కేలా సబ్ కోటా ఇవ్వడమూ అంతే ముఖ్యమని ఆమె అభిప్రాయపడ్డారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలంటే రాజ్యాంగ సవరణ చేయాలని అన్నారు.




2లో..

# ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్ మృతిపట్ల కేసీఆర్ సంతాపం

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

తెలంగాణ ఉద్యమకారుడు, బహుజన మేధావి, ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్ మరణం పట్ల.. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంతాపం ప్రకటించారు.

2లో..



# మరోసారి సిట్ ముందుకు ప్రభాకర్

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం జరిగింది. ఈ కేసులో ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావును మరోసారి విచారించారు సిట్ అధికారులు. బుధవారం ఉదయం సిట్ అధికారుల ముందు ఏడోసారి విచారణకు హాజరయ్యారు ప్రభాకర్ రావు. ఈసారి విచారణలో పలు కీలక అంశాలను ప్రస్తావిస్తూ ప్రభాకర్ రావును సిట్ అధికారులు ప్రశ్నిస్తున్నారు.


మిగతా 2లో..



# కాళేశ్వరం అవినీతి ఇంజినీర్లకు ఇక చుక్కలే

- ఈడీ దృష్టిలో ఇంజనీర్ల అక్రమాస్తుల విచారణ
- అభిషేక్ రావు కంపెనీల్లో పెట్టుబడులపై ఆరోపణలు
- థాయ్‌లాండ్‌లో డెస్టినేషన్ వెడ్డింగ్‌పై ఈడీ దృష్టి
- ప్రాజెక్టులో డిజైన్ లోపాలు, నాణ్యతా సమస్యలపై పీసీ ఘోస్ కమిషన్ విచారణ

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)



కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులో క్రమ క్రమంగా అవినీతి అధికారుల దోపిడీ వెలుగులోకి వస్తోంది. మాజీ ఇంజనీర్ఇన్‌చీఫ్ మురళీధర్ రావు ఈ ప్రాజెక్టు నిర్మాణంలో కీలక పాత్ర పోషించారు. ఆయనపై ఆరోపణలు రావడంతో ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో ఏసీబీ అధికారులు అరెస్టు చేశారు. హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లోని ఆయన నివాసంతో సహా 10 ప్రాంతాల్లో ఏసీబీ సోదాలు నిర్వహించగా, దాదాపు 200 కోట్ల రూపాయల విలువైన ఆస్తులు గుర్తించారు. ఇందులో విల్లాలు, ఫ్లాట్‌లు, ఓపెన్ ప్లాట్‌లు, వాణిజ్య భవనాలు, బ్యాంక్ డిపాజిట్లు, బంగారం వంటివి ఉన్నాయి. ఈ క్రమంలో ఈ ప్రాజెక్టులో పనిచేసిన మరికొంత మంది ఇంజనీర్లపై కూడా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఫోకస్ చేసింది.

2లో..



# ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్‌పై మంత్రి కీలక ప్రకటన!

- కొన్ని అనివార్య కారణాల వల్ల ప్రాజెక్టు ఆలస్యమైంది
- దసరా నాటికి కారిడార్‌ను ప్రజల వినియోగానికి అందుబాటులోకి తీసుకొస్తామని హామీ

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)


హైదరాబాద్ నగర వాహనదారులకు శుభవార్త. నగరంలోని ప్రముఖ ఎలివేటెడ్ కారిడార్‌లలో ఒకటైన ఉప్పల్‌నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ పనులు త్వరలోనే పూర్తి కానున్నాయి. ఈ మేరకు రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కీలక ప్రకటన చేశారు. ఈరోజు మంత్రి స్థానిక ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డితో కలిసి కారిడార్ పనులను పరిశీలించారు.

2లో..

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : చొల్లేటి రాజేష్
తెలుగు దిన పత్రిక

# తెలుగు రాష్ట్రాల జలవివాదాలపై కీలక అడుగు

(మొదటి పేజీ తరువాయి)



ఈ సమావేశం అనంతరం మంత్రి నిమ్మల రామానాయుడు న్యూఢిల్లీలో విలేకర్లతో మాట్లాడుతూ.. ఈ సమావేశం ఆహ్లాదకర వాతావరణంలో జరిగిందన్నారు. ఇరు రాష్ట్రాలు ఇచ్చి పుచ్చుకొనే ధోరణిలో చర్చలు జరిగాయని తెలిపారు. శ్రీశైలం ప్రాజెక్టును కాపాడుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.ఆ క్రమంలో శ్రీశైలం ప్రాజెక్టు మరమ్మతులు, రక్షణ చర్యలపై ఈ సందర్భంగా చర్చించామన్నారు. నిపుణుల కమిటీ నివేదిక ఆధారంగా చర్యలు చేపడతామని కేంద్ర మంత్రి స్పష్టం చేశారని పేర్కొన్నారు. కృష్ణా నది బోర్డు అమరావతిలో ఉండేలా నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. అలాగే గోదావరి బోర్డు తెలంగాణలో ఏర్పాటు చేసేలా నిర్ణయించామని తెలిపారు. శ్రీశైలం ప్రాజెక్ట్ మరమ్మతులు చేసేందుకు ఏపీ అంగీకారించిదన్నారు. అలాగే టెలిమెట్రీ ఏర్పాటుకు సైతం అంగీకరించామని మంత్రి నిమ్మల వివరించారు.

కేంద్ర జల శక్తి శాఖ మంత్రి సీ ఆర్ పాటిల్ అధ్యక్షతన తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం బుధవారం న్యూఢిల్లీలో జరిగింది. తెలుగు రాష్ట్రాల జల వివాదాలపై సుమారు గంటన్నర పాటు ఈ సమావేశం జరిగింది. అయితే ఈ సమావేశంలో పోలవరం బనకచర్ల ప్రాజెక్ట్ ఆవశ్యతను సీఎం చంద్రబాబు వివరించినట్లు తెలుస్తుంది. గోదావరి నుంచి సముద్రంలోకి ఏటా 2 వేల నుంచి 3 వేల టీఎంసీల నీరు సముద్రంలో కలుస్తాయని తెలిపారు. ఈ నీటిని బనకచర్ల ద్వారా రాయలసీమకు మళ్లిస్తే ఆ ప్రాంతానికి లబ్ది చేకూరుతోందని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు సోదాహరణగా ఈ భేటీలో వివరించారని సమాచారం. అలాగే అందుకు సంబంధించిన సమగ్ర వివరాలను సైతం కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌కు ఆయన అందజేశారు. ఏ ఒక్క రాష్ట్రానికి ఇబ్బంది కలిగించకుండా.. సముద్రంలోకి వెళ్లే గోదావరి మిగులు జలాలను మాత్రమే వినియోగించుకోవడమే తమ ప్రధాన లక్ష్యమని ఈ సమావేశంలో సీఎం చంద్రబాబు స్పష్టం చేసినట్లు తెలుస్తుంది. ఇక తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిన ఎజెండాలోని 13 అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు.

## కృష్ణా జలాలను చంద్రబాబు, జగన్ అక్రమంగా తరలించారు...

(మొదటి పేజీ తరువాయి)

ఇప్పటికే తెలంగాణకు చెందిన కృష్ణా జలాలను చంద్రబాబు, జగన్ ఏపీకి తరలించుకుపోయారని కోమటిరెడ్డి అన్నారు. భవిష్యత్తులో గోదావరిపై నాసిక్ లో ప్రాజెక్టు కడిగే తెలంగాణ పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టు దేశంలోనే ఒక వింత అని... అది కూలిపోతే ప్రపంచంలో మరో వింతగా మారుతుందని ఎద్దేవా చేశారు. మేడిగడ్డ ప్రాజెట్లు మొత్తం కూలిపోతుందని ఇప్పటికే ఎన్డీఎస్ఏ రిపోర్టు కూడా ఇచ్చిందని తెలిపారు.



## ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్‌పై మంత్రి కీలక ప్రకటన!

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన.. "కొన్ని అనివార్య కారణాల వల్ల ప్రాజెక్టు ఆలస్యమైందని.. అయితే ఈ ఏడాది దసరా నాటికి కారిడార్‌ను ప్రజల వినియోగానికి అందుబాటులోకి తీసుకొస్తామని హామీ ఇచ్చారు. ఆలస్యానికి ఎవ్వరినీ వ్యక్తిగతంగా బాధ్యులుగా నిలబెట్టాల్సిన అవసరం లేదని మంత్రి తెలిపారు. ఉప్పల్ చౌరస్తాలో ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు, ఘట్‌కేసర్, యాదాద్రి, వరంగల్ వైపు వెళ్లే వాహనదారులకు వేగవంతమైన ప్రయాణాన్ని అందించేందుకు ఈ ఎలివేటెడ్ కారిడార్ రూపుదిద్దుకుంది. ఈ ఆరు లేన్ల ఎలివేటెడ్ కారిడార్ ప్రాజెక్టు కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్మితమవుతోంది. దీని అంచనా వ్యయం రూ. 626.76 కోట్లు కాగా..భూసేకరణ వ్యయాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరిస్తోంది. భూసేకరణకి రూ. 330కోట్ల నుంచి రూ. 768 కోట్ల వరకు ఖర్చు అవుతుందని అంచనా. నిర్మాణానికి ఎదురైన సవాళ్లు ఈ ప్రాజెక్టు 2017లో ప్రారంభమైనా, అనేక సాంకేతిక, పరిపాలనా కారణాలతో పనులు నెమ్మదించాయి. మొదట ప్రాజెక్టును చేపట్టిన గాయత్రీ సంస్థ వెనక్కు తగ్గడంతో జాప్యం ప్రారంభమైంది. భూసేకరణ, యుటిలిటీల మార్పిడి (విద్యుత్ లైన్లు, నీటి పైపులు మొదలైనవి) వంటి సమస్యలు నిర్మాణాన్ని నిలిపివేశాయి. ఈ ఆలస్యాల కారణంగా రోజూ ఉప్పల్ చౌరస్తా వద్ద ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడుతూ, ప్రజలు గుంతల రోడ్లపై ప్రయాణిస్తూ తీవ్ర అసౌకర్యాలు అనుభవిస్తున్నారు. ఈ కారిడార్ పూర్తి అయితే హైదరాబాద్ తూర్పు ప్రాంత ప్రజలకు పెద్దగా ఉపశమనం లభిస్తుంది. జాతీయ రహదారి 163 మీద రాకపోకలు సులభతరం అవుతాయి. ఔట్‌ఘట్, యాదాద్రి, వరంగల్ దిశగా ప్రయాణించే వాహనదారులకు ప్రయాణ సమయం తగ్గుతుంది. ఇది పూర్తి అయిన తర్వాత నగర రహదారి మౌలిక సదుపాయాల్లో ఒక కీలక మైలురాయిగా నిలుస్తుంది.

## కాళేశ్వరం అవినీతి ఇంజినీర్లకు ఇక చుక్కలే

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వ ధనాన్ని సొంత కంపెనీల్లో పెట్టుబడులుగా మళ్లించడం, విదేశాల్లో ఖరీదైన డెస్టినేషన్ వెడ్డింగ్‌లు నిర్వహించడం వంటి అక్రమాలపై ఈడీ విచారణను ముమ్మరం చేసింది. ఈ సందర్భంగా, మాజీ ఇంజనీర్ఇన్‌చీఫ్ మురళీధర్ రావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నూనె శ్రీధర్, మాజీ ఇంజనీర్ఇన్‌చీఫ్ భూక్యా హరిరామ్ నాయక్ సహా పలువురిపై ఆరోపణలు ఉన్నాయి.

ఈడీ దృష్టి ఇప్పుడు మురళీధర్ రావు కొడుకు అభిషేక్ రావు నడుపుతున్న కంపెనీలపై కూడా ఫోకస్ చేసింది.

కాళేశ్వరం ప్రాజెక్టు సంబంధిత లావాదేవీల ద్వారా అక్రమంగా సంపాదించిన డబ్బును అభిషేక్ రావు కంపెనీల్లో పెట్టుబడులుగా మళ్లించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ పెట్టుబడులపై ఈడీ విచారణను ముమ్మరం చేసింది. ఈ కేసులో ఏసీబీ గుర్తించిన ఆస్తులు, లావాదేవీల వివరాలను ఈడీ అధికారులు కోరనున్నారు.

`థాయ్‌లాండ్‌లో డెస్టినేషన్ వెడ్డింగ్

ఎక్స్‌క్యూటివ్ ఇంజనీర్ నూనె శ్రీధర్ కూడా కాళేశ్వరం ప్రాజెక్టులో మూడు ప్యాకేజీలలో పనిచేశారు. ఆయన ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో ఏసీబీ అరెస్టు చేసింది. 13 ప్రాంతాల్లో నిర్వహించిన సోదాల్లో 4500 చదరపు అడుగుల ఫ్లాట్, విల్లా, 19 రెసిడెన్షియల్ ప్లాట్‌లు, 16 ఎకరాల వ్యవసాయ భూమి, హోటల్ పెట్టుబడులు వంటి ఆస్తులు గుర్తించారు. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, శ్రీధర్ తన కొడుకు పెళ్లి కోసం థాయ్‌లాండ్‌లో కోట్ల రూపాయలు ఖర్చు చేసి డెస్టినేషన్ వెడ్డింగ్ నిర్వహించారు. ఈ ఖర్చులపై ఈడీ ప్రత్యేక దృష్టి సారించింది. ఈ లావాదేవీల వెనుక ఉన్న ఆర్థిక వనరులను గుర్తించేందుకు విచారణ చేపడుతోంది. ఈడీ, ఏసీబీ నుంచి మురళీధర్ రావు, నూనె శ్రీధర్, హరిరామ్ నాయక్‌లకు సంబంధించిన అవినీతి కేసు వివరాలను కోరనుంది. ఈ విచారణ ద్వారా, ప్రాజెక్టు నిధుల దుర్వినియోగం, బినామీ లావాదేవీలు, అక్రమ ఆస్తుల సముపార్జన వంటి అంశాలను లోతుగా పరిశీలించనుంది.



కాళేశ్వరం ప్రాజెక్టు

కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు, ప్రపంచంలోనే అతిపెద్ద బహుళదశల లిఫ్ట్ ఇరిగేషన్ పథకంగా ప్రచారం పొందింది. ఈ ప్రాజెక్టు నిర్మాణంలో అనేక అక్రమాలు, నాణ్యతా లోపాలు జరిగాయని ఆరోపణలు వచ్చాయి. మెడిగడ్డ బ్యారేజీ వద్ద పియర్లు కుంగిపోవడం, నిర్మాణంలో లోపాలు, డిజైన్ లోపాలను నేషనల్ డామ్ సేఫ్టీ అథారిటీ నివేదిక స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో, ఈ ప్రాజెక్టులో పనిచేసిన అధికారులపై అవినీతి ఆరోపణలు తీవ్రమయ్యాయి. ఈ విషయంపై జస్టిస్ పీసీ ఘోస్ కమిషన్ విచారణ జరుపుతోంది. ఈడీ ఈ కేసులో నగదు లావాదేవీలపై దృష్టి సారించింది.



## ఆ విషయం చర్చకు రాలేదు

(మొదటి పేజీ తరువాయి)

తెలుగు రాష్ట్రాల మధ్య కృష్ణా, గోదావరి జలాల విషయంలో నెలకొన్న సమస్యలపై చర్చించేందుకు అధికారులు, ఇంజినీర్లతో ఒక కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు రేవంత్ రెడ్డి వెల్లడిరచారు. ఆంధ్రప్రదేశ్ నుంచి గోదావరిబనకచర్ల ప్రాజెక్టును నిర్మిస్తామనే ప్రతిపాదన ఈ సమావేశంలో రాలేదని ఆయన తేల్చి చెప్పారు. అలాంటి ప్రతిపాదనే రానప్పుడు దానిని ఆపాలనే చర్చ కూడా ఉండదని ఆయన వ్యాఖ్యానించారు. ఇది అపెక్స్ కమిటీ సమావేశం కాదని కూడా ఆయన స్పష్టం చేశారు.

గతంలో కేసీఆర్ తెలంగాణ హక్కులను ఆంధ్రప్రదేశ్‌కు ధారాదత్తం చేశారని రేవంత్ రెడ్డి విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన పొరపాట్లను సరిదిద్దే ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. పెండిరగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారం కోసమే ఈ సమావేశం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో కేంద్రం ఎవరి పక్షానా మాట్లాడలేదని, కేవలం సమన్వయకర్త పాత్ర మాత్రమే పోషించిందని ఆయన పేర్కొన్నారు.



## జాగ్రత్త పడండి

(మొదటి పేజీ తరువాయి)

అది కేంద్రం పరిధిలో ఉంటుందని, రాష్ట్ర అసెంబ్లీ, కౌన్సిల్ పాస్ చేసిన బిల్లులు కేంద్రం వద్ద పెండిరగ్‌లో ఉన్నాయని అన్నారు. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను 42శాతానికి పెంచుతూ కేబినెట్ చేసిన సవరణ తీర్మానం గవర్నర్ వద్ద పెండిరగ్ లో ఉందని వ్యాఖ్యానించారు

`జాగ్రత్త పడాలి..!

గవర్నర్ కేబినెట్ ప్రతిపాదనకు ఆమోదముద్ర వేసి గెజిట్ జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. గవర్నర్ గారు ఆర్డినెన్స్ ఇచ్చినా రాష్ట్ర ప్రభుత్వం కేవియట్ వేయకుంటే ఎవరైనా కోర్టుకు వెళ్లి రిజర్వేషన్లకు అడ్డు తగిలే ప్రమాదం ఉందన్నారు. ఆ అవకాశం ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రిజర్వేషన్లను పెంచుతూ చట్ట సవరణ చేసే అధికారం కేంద్రం పరిధిలో ఉంటే.. ఉన్న రిజర్వేషన్లలో సబ్ కేటగరైజేషన్ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వానిదే అని అన్నారు. రాజకీయ అవకాశాలు దక్కని కులాల నుంచి సర్పంచులు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, మున్సిపల్ చైర్మన్ లు కావాలంటే సబ్ కేటగరైజేషన్ ఒక్కటే మార్గం అని చెప్పారు.

## మరోసారి సిట్ ముందుకు ప్రభాకర్

(మొదటి పేజీ తరువాయి)

ఇందులో భాగంగా ప్రభాకర్ రావు మూడు సెల్ ఫోన్స్‌ను వాడినట్లు గుర్తించారు. ఒక సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. తన వ్యక్తిగతమైన మొబైల్స్‌ను సిట్‌కు అందజేయాలని గతంలోనే సిట్ ఆదేశాలు ఇస్తూ నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. అయితే కేవలం ఒక మొబైల్‌ను మాత్రమే సిట్ అధికారులకు ప్రభాకర్ రావు అందజేసినట్లు తెలుస్తోంది. సిట్‌కు ఇచ్చిన మొబైల్‌లో డేటా క్లియర్ చేసి ఇచ్చినట్లు సిట్ గుర్తించింది. మరో రెండు మొబైల్స్ అమెరికాలో మర్చిపోయి వచ్చానని అధికారులకు ప్రభాకర్ రావు చెప్పినట్లు సమాచారం. 2023, నవంబర్‌లో ఫోన్ ట్యాపింగ్ జరిగింది. దాదాపు 618 మంది రాజకీయ నేతల ఫోన్లను ట్యాప్ చేశారు. ఈ క్రమంలో 2023 ఎన్నికల సమయంలో వాడిన ఫోన్‌ను అప్పగించాలని సిట్ అధికారులు ఆదేశించారు. అయితే కేవలం ఒక్క మొబైల్‌ను మాత్రమే సిట్ అధికారులకు ఇచ్చారు ప్రభాకర్. అందులోని డాటాను మొత్తం క్లియర్ చేసి ఇచ్చినట్లు సమాచారం. ఇక.. 2023 నవంబర్‌లో జరిగిన ట్యాపింగ్ వ్యవహారంపై ప్రభాకర్‌ను సిట్ అధికారులు సుదీర్ఘంగా ప్రశ్నిస్తున్నారు. నిన్న, ఈరోజు జరిగిన విచారణలో పలు కీలక అంశాలు వెలుగులోకి వచ్చిట్లు తెలుస్తోంది. ఇప్పటికే రాజకీయ నేతలు ఇచ్చిన స్టేట్‌మెంట్స్ ఆధారంగా ప్రభాకర్ రావును సిట్ ప్రశ్నిస్తోంది.






## మూడురోజులు కొన్ని జిల్లాల్లో భారీ వర్షాలు

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

తెలంగాణలో రాగల నాలుగు రోజులు మోస్తరు నుంచి భారీ వానలు పడే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. బుధవారం ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ బలమైన ఈదురుగాలులతో వానలు పడే అవకాశాలున్నాయని చెప్పింది. గురువారం నల్గొండ, సూర్యాపేట, నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాల్లో భారీ వర్షా లు పడుతాయని చెప్పింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, వరంగల్, జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో కూడిన వానలు కురుస్తాయని తెలిపింది. శుక్రవారం మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట జిల్లాల్లో భారీ వర్షా లు పడుతాయని చెప్పుకొచ్చింది. అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షా లు కురిసే ఛాన్స్ ఉందని వివరించింది. శనివారం నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండల్లో భారీ వానలు కురిసే అవకాశాలున్నాయని తెలిపింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. ఇదిలా ఉండగా.. గడిచిన 24గంటల్లో మెదక్, కామారెడ్డి, హన్మకొండ తదితర ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షా లు కురిశాయని వాతావరణశాఖ తెలిపింది.

## ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్ మృతిపట్ల కేసీఆర్ సంతాపం

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో జర్నలిస్టు మేధావిగా, యాక్టివిస్ట్‌గా ప్రభంజన్ యాదవ్ చేసిన కృషిని కేసీఆర్ స్మరించుకున్నారు. ఢిల్లీలో తాను చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసి తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ప్రభంజన్ యాదవ్ ఉద్యమ నిబద్ధత గొప్పదని కేసీఆర్ అన్నారు. మహాత్మా పూలే, అంబేద్కర్ సామాజిక తాత్విక ఆలోచనా దృక్పథంతో, బీసీ కులాల హక్కులు, పురోగతి కోసం నిత్యం తపించే ప్రభంజన్ యాదవ్ మరణంతో తెలంగాణ ఒక గొప్ప తాత్వికున్ని, సామాజిక ఉద్యమకారున్ని కోల్పోయిందని విచారం వ్యక్తం చేశారు. శోక తప్తులైన వారి కుటుంబ సభ్యులకు కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.



# దమ్మపేటలో ఇందిరా మహిళా శక్తి సంబురాలు...

- గ్రామీణ మహిళలలో ఉత్సాహం నింపిన వేడుక
- వడ్డీలేని రుణాలు రెండు కోట్ల 50 లక్షల విలువైన చెక్కుల పంపిణీ

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**





కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వాక్రా మహిళల కు వడ్డీ లేని రుణాల అశ్వారావుపేట నియోజకవర్గంలోని దమ్మపేట మండలం మందలపల్లి గిరిజన బాలుర జూనియర్ కళాశాలలో ఓ అద్భుతమైన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.
ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట, దమ్మపేట, ములకలపల్లి, చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి మండలాల నుండి వచ్చిన ద్వాక్రా మహిళలు వేలాదిగా పాల్గొన్నారు. ద్వాక్రా మహిళల సాంస్కృతిక ప్రతిభకు ప్రాధాన్యతను ఇస్తూ సాంస్కృతిక ప్రదర్శనలు, ఆటల పోటీలు, ముగ్గుల పోటీలు తదితర చక్కని కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ పోటీలలో విజేతలకు నిలిచిన ద్వాక్రా మహిళలకు బహుమతులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధులుగా తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ పాల్గొని ద్వాక్రా మహిళలకు సుమారు రూ 2 కోట్లు 50 లక్షల విలువైన చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమం గ్రామీణ మహిళల ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతోపాటు, వారి సామాజిక, ఆర్థిక స్థితిగతుల బలోపేతానికి దోహదపడనుంది. ఈ కార్యక్రమంలో ఉన్నత స్థాయి అధికారులు, మండల స్థాయి అధికారులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా ప్రమాణస్వీకారం నాయి బ్రాహ్మణ సంఘం

**తెలంగాణ ముచ్చట్లు జోగులాంబ గద్వాల జిల్లా**

శ్రీ శ్రీ శ్రీ లక్ష్మి వైకుంఠ నారాయణస్వామి దేవాలయం మండల కేంద్రంలో ఉన్నటువంటి నాయి బ్రాహ్మణ సేవా సంఘం రాజోలిమండల కులవృత్తిని ఎంతో సగర్వంగా నిర్వహిస్తూ బీద వాళ్లకు సహాయం చేస్తూ నిరుపేదలకు అండగా అలాగే కొనసాగుతూ ఉండాలంటూ నూతన అధ్యక్షుడు గా ఎన్నుకోవడం జరిగింది దస్తగిరి రాజోలి మండల అధ్యక్షుడు ప్రధాన కార్యదర్శి కూపేంద్ర మాన్ దొడ్డి కోశాధికారి మ్ రమేష్ గౌరవ అధ్యక్షులు పరమేష్ ఉపాధ్యక్షులు. ఎం వెంకటేశ్వర్లు ఉపాధ్యక్షులు చిన్న రాజు రాజోలి తాలూకా ప్రధాన కార్యదర్శి ఎం ఆంజనేయులు ఆధ్వర్యంలో నాయి బ్రాహ్మణ సభ్యులందరూ గ్రామ ప్రజలు సంఘం వారి కమిటీ పాల్గొనడం జరిగింది



## ఇందుకేనా?

కాకికి కాకివల్ల
హాని లేదు!

కోతికి కోతివల్ల
హాని లేదు!

ఏ జాతికీ ఆ జాతివల్ల
హాని లేదు!

మనిషికి మనిషివల్ల
తీరని హాని!

అన్ని జాతుల్లో గొప్పది
మానవజాతి-ఇందుకేనా

-తమ్మినేని అక్కిరాజు
హైదరాబాద్

# విద్య కళాశాలలో ధర్నా

**హన్మకొండ,తెలంగాణ ముచ్చట్లు:**



విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలన్న డిమాండ్‌తో యూనివర్సిటీ కాలేజీ ఆఫ్ ఎద్యుకేషన్ (బీఈడీ, ఎంఈడి) విద్యార్థులు కళాశాల ప్రాంగణంలో ధర్నా నిర్వహించారు. గత కొన్ని రోజులుగా విద్యార్థులు మానసిక వేదనకు గురవుతున్న పరిస్థితుల్లో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.
ఎన్‌సీటీఈ నిబంధనలను పాటించకుండా బీఈడీ, ఎంఈడి అర్హతలే లేని వ్యక్తిని ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్‌గా నియమించారని, ఆయనకు విద్యా కళాశాలపై ఏ బాధ్యతా బోధ లేదని విద్యార్థులు చెప్పారు. కళాశాలలో రెగ్యులర్ అధికారులు లేకపోవడం వల్ల తమ సమస్యలకు పరిష్కారం దొరకడం లేదని, బాధ్యత కలిగిన అధికారులను వెంటనే నియమించాలని డిమాండ్ చేశారు. తమ సమస్యలు వెంటనే పరిష్కరించాలని, ఉపకులపతి స్వయంగా కళాశాలకు వచ్చి భరోసా ఇవ్వాలంటూ ధర్నా కొనసాగిస్తున్నారు. సమస్యలు పరిష్కరించని పరిస్థితిలో గవర్నర్‌కు వినతిపత్రం ఇవ్వాల్సి వస్తుందని విద్యార్థి నాయకులు హెచ్చరించారు. ఈ ధర్నాలో బీఈడీ, ఎంఈడి విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రేమ వ్యవహారం.. పురుగు మందు తాగి
# యువకుడి ఆత్మహత్య

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**





ప్రేమ వ్యవహారం లో యువతి తల్లిదండ్రులు ఆమే ప్రేమికుడిని మందలించడం, దాడి చేయడం, చంపుతానని బెదిరించడంతో పురుగు మందు తాగి ఓ యువకుడు ఆత్మహత్యాయత్నం చేసుకుని హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఖమ్మం రూరల్ మండలం పడమటి తండాలో నివాసం ఉంటున్న తుమోజు సరస్వతి తన కొడుకు ఆత్మహత్య చేసుకొని మరణించిన ఘటనపై బుధవారం ఖమ్మం రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. తమ ఏకైక కుమారుడు విఘ్నేష్ చారి (20)ఖమ్మం పట్టణంలో వెల్డింగ్ పని చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఈ క్రమంలో ఖమ్మం పట్టణానికి చెందిన ఒక ముస్లిం యువతీ పరిచయం కావడంతో వారు ఇరువురు గత మాట్లాడుకోవడం కొద్దికాలంగా ఫోన్ లో గమనించిన యువతి తల్లిదండ్రులు పఠాన్ రఫీ, షకీలా దంపతులు ఈ నెల 1న విఘ్నేష్ చారిని కలిసి నువ్వు చచ్చిపో.. లేకపోతే మేమే చంపుతామని బెదిరించి అతనిపై దాడి చేశారు. వారికి భయపడిన విఘ్నేశ్ ఈ నెల 3న కలుపు మందు తాగి కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో వారు ఖమ్మంలో ఒక ప్రవైట్ హాస్పిటల్ లో చేర్పించగా చికిత్స పొందుతున్నాడు. బుధవారం చికిత్స పొందుతున్న విగ్నేష్ మృతి చెందాడు. మృతుడి తల్లి సరస్వతి ఫిర్యాదు మేరకు ఖమ్మం రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఈనెల 28న భవన నిర్మాణ కార్మికుల రాష్ట్ర మహాసభ

- శ్రమశక్తి అవార్డు గ్రహీత గిన్నారపు మహేందర్ పిలుపు

**సిద్దిపేట,తెలంగాణ ముచ్చట్లు:**



రాష్ట్ర స్థాయిలో భవన నిర్మాణ రంగ కార్మికుల సమస్యలపై చర్చించేందుకు ఈ నెల 28న సిద్దిపేటలో రాష్ట్ర మహాసభ నిర్వహించనున్నట్లు భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిన్నారపు మహేందర్ తెలిపారు. హైదరాబాద్ రోడ్‌కు సమీపంలోని కొండమల్లయ్య గార్డెన్స్ వద్ద జరిగే ఈ మహాసభకు వేలాది మంది కార్మికులు పనులు ఆపి హాజరవ్వాలని పిలుపునిచ్చారు.
కార్యక్రమానికి కార్మిక శాఖ, గనుల శాఖ మంత్రి వివేక్ వెంకట్ స్వామి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర అధ్యక్షుడు ధరీపెల్లి చంద్రం ముఖ్య అతిథులుగా పాల్గొననున్నారు. ఈ సమావేశంలో కార్మికుల సమస్యలను మంత్రుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చొరవ తీసుకోవాలని మహేందర్ స్పష్టం చేశారు.
ముఖ్యమంత్రి ప్రకటించిన ప్రమాద బీమా రూ. 6 లక్షలు, పెన్షన్ రూ. 2000 వంటి పథకాలు ఆమోదయోగ్యమైనవే అయినా, అసంఘటిత కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు ఇప్పటికీ పరిష్కారంగా మిగిలాయని అన్నారు. నిర్మాణ రంగంలో దశలవారీగా వృద్ధి చెందుతున్న సెస్సు నిధులను కేవలం కార్మిక సంక్షేమం కోసమే వినియోగించాలని, మధ్యలో వేరే శాఖలకు మళ్లించడం వల్ల పథకాలు కుంటుపడుతున్నాయని విమర్శించారు.
గత దశాబ్ద కాలంలో కార్మిక సంక్షేమ నిధుల వినియోగంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయని, కొన్ని దరఖాస్తులకు నిధులు మంజూరు అయినా, అవి అసలు కార్మికులకు కాకుండా ఇతరుల చేతుల్లోకి వెళ్లడం బాధాకరమన్నారు. అధికారుల దృష్టిలో అసంఘటిత కార్మికుల కుటుంబ సంక్షేమమే ప్రాధాన్యమవ్వాలని సూచించారు.
ఈ మహాసభలో రాష్ట్ర ప్రచార కార్యదర్శి నల్ల స్వామి, ఎండి సాదిక్, గిన్నారపు రవి, జేరిపోతుల సారంగపాణి తదితరులు పాల్గొన్నారు. సోమవారం జరగనున్న ఈ మహాసభకు కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై, తమ హక్కుల కోసం ఏకమవ్వాలని పిలుపునిచ్చారు.



# ట్రైబల్ జర్నలిస్టులకు శిక్షణ తరగతులు

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**

ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వచ్చే నెల 4, 5 తేదీల్లో హైదరాబాద్‌లో జర్నలిస్టులకు శిక్షణ తరగతులు నిర్వహించనున్నారు. మాజీ పార్లమెంట్ సభ్యుడు, అసోసియేషన్ చీఫ్ అడ్వైజర్ అజ్మీర సీతారాం నాయక్ నేతృత్వంలో రాష్ట్ర అధ్యక్షుడు బానోత్ వెంకట్ నాయక్ బుధవారం నాంపల్లిలో మీడియా అకాడమీ చైర్మన్, ఐఎన్‌పీఆర్ జాయింట్ డైరెక్టర్ డి.ఎస్.జగన్‌ను కలిసి శిక్షణ కార్యక్రమాలపై వినతిపత్రం సమర్పించారు.
ఈ సందర్భంగా అధికారులు శిక్షణ తరగతుల నిర్వహణకు అంగీకారం తెలియజేసినట్టు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ట్రైబల్ జర్నలిస్టులకు విడతల వారీగా శిక్షణ అందించనున్నట్టు నిర్వాహకులు వెల్లడించారు. ప్రారంభంగా ఈ తరగతులను విజయవంతంగా పూర్తి చేసిన తర్వాత మిగతా జిల్లాల్లో కూడా నిర్వాహణ జరుగుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా నుంచి సంఘ నాయకులు శ్రీకాంత్ నాయక్, రాంపల్లి నరసింహ, కేదారి దుర్గయ్య, వెంకటేశ్వర్లు, సాలా అనిల్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం అతిథులను శాలువాలతో సత్కరించారు.







# అత్యంత వైభవంగా ముగిసిన పాశుపతయాగం

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

తెలంగాణ రాష్ట్ర ధూప దీప నైవేద్య అర్చక సంఘం ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా నిర్వహించబడుతున్న పాశుపత యాగం బుధవారం అత్యంత వైభవంగా, మహా పూర్ణాహుతితో ముగిసింది. ఇట్టి పూర్ణాహుతి కార్యక్రమంలో కేంద్ర మాజీ మంత్రివర్యులు సముద్రాల వేణుగోపాల ఆచార్యులు పాల్గొని పూర్తి చేశారు. 33 జిల్లాల నుండి వేలాదిగా తరలి వచ్చి కార్యక్రమంను విజయవంతం చేశారు. సుమారు 2 వేల మంది పైగా అర్చకులు పాల్గొని తెలంగాణా రాష్ట్రం అభివృద్ధిపథంలో కొనసాగాలని, రాష్ట్రం ప్రథమ స్థానంలో నిలవాలని ఆకాంక్షిస్తూ ప్రభుత్వ పెద్దలను వేలాది మంది అర్చకులు ఆశీర్వదించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సముద్రాల వేణుగోపాలచారి మాట్లాడుతూ... ధూప దీప నైవేద్య అర్చకుల న్యాయమైన కోర్కెలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి అతిత్వరలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇట్టి కార్యక్రమంలో ఖమ్మం జిల్లా నుండి అధ్యక్షులు మునగలేటి రమేష్ శర్మ, కార్యదర్శి మరింగంటి భార్గవ చార్యులు, కన్వీనర్ అన్నవజ్జుల ప్రసాద శర్మ, యశ్వంత్ శర్మ, నందుల ఉదయ్ శర్మ, మట్టపల్లి మల్లికార్జున శర్మ, ఇంగువ రామకృష్ణ శర్మ, కురిమేటి రామకృష్ణ శాస్త్రి, నరేంద్ర చారి, నాగేంద్ర చారీ, ఇంగువ పూర్ణానంద శర్మ, ఇంగువ సంగమేశ్వర ప్రసాద్, చిలకమర్రి స్వామి నాథన్, చిలుకూరి నాగమూర్తి, ఉమేష్ బాజీపేయి, బుర్ర సుందర్ కుమార చార్యులు, తెరల భాను ప్రసాద్ శర్మ ఇతర నాయకులు పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# తెలంగాణ నీటి వాట హక్కును కేసీఆర్ ప్రభుత్వం ఆంధ్ర ప్రదేశ్ కు తాకట్టు పెట్టింది - పొంగులేటి

- తెలంగాణ కు రావాల్సిన నీటి చుక్కను కూడా మా ప్రభుత్వం వదులుకోదు
- కేంద్రం పెద్దన్న పాత్రను వహించడంలో విఫలం అయింది

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**



గడచిన కొన్ని రోజుల నుంచి గోదావరి, కృష్ణా పరివాహక ప్రాంతానికి సంబంధించిన అనేక అంశాల మీద వాడి వేడి చర్చ నడుస్తుందని రాష్ట్ర రెవిన్యూ, పౌరసరఫరాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. బుధవారం ములకలపల్లి మండలం తిమ్మంపేట లో ఏర్పటు చేసిన సమావేశంలో ఆయన అప్పటి రాష్ట్ర ప్రభుత్వం, మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభత్వంపై ఆశక్తికర వ్యాక్యలు చేశారు. ఆనాటి ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ కు సంబంధించి ఈ రెండు నదులు, వాటి పై ఉన్న ఉపనదుల మీద అనేక అనేక నీటి విషయాలమీద రాష్ట్ర విభజనలో, విభజన చట్టంలో పేర్కొన బడ్డ అనేక చట్టాల విషయంలో పెద్దన్న పాత్ర పోషించాల్సిన కేంద్ర ప్రభత్వం 10 సంవత్సరాలలో ఏనాడు మాట్లాడలేదన్నారు. మాట్లాడినా ఏదో మొక్కు బడిగా వారి స్వలాభం కోసం వారి రాజకీయ లబ్ధికోసం ఈ రెండు నదులకు సంబంధించిన అంశాలని పరిష్కరించకుండా వారి చేతుల్లో పెట్టుకొని ఉంచారన్నారు. దాని పరినామం రాష్ట్ర విభజన జరిగిన తరువా ఆనాటి తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రశేఖర్ రావు ఎఫెక్స్ కమిటీ మీటింగ్ లో రెండు రాష్ట్రాలకు సంబంధించిన ముఖ్య నాయకులు అందరూ కూర్చున్నప్పుడు ఈ రాష్ట్రానికి సంబంధించిన నీటి వాటా విషయంలో నిమ్మకు నీరెత్తినట్లు రాష్ట్ర ప్రజల ప్రయోజనాలకోసం కాకుండా ఆ నాటి వారి స్వార్ధపూరిత ప్రయోజనాలకోసం వారి స్వలాభం కోసం తెలంగాణ రాష్ట్ర రైతన్నలకు రావాల్సిన హక్కుని కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి తాకట్టు పెట్టారన్నది ముమ్మాటికి నిజం అన్నారు. బంకచర్ల విషయంలో గడచిన నెల రోజులనుంచి బంకచర్ల నీటి లబ్ధిని గురించి ఆంధ్ర ప్రదేశ్ ప్రభత్వం ఏ రకంగా తాపత్రయ పడుతూ కేంద్ర ప్రభుత్వా సహకారంతో తెలంగాణ నీటి వాటాని, హక్కుని తుంగలో తొక్కేందుకు ప్రయత్నిస్తుందో చూస్తున్నాం. దీనికి అప్పటి ప్రభత్వం తగు సమయంలో తగు నిర్ణయం తీసుకోకపోగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి లబ్ది చేరే అనేక అంశాల పై అప్పటి ప్రభుత్వం చేసిన సంతకాలను మా ప్రభత్వం బయట పెట్టిందన్నారు. తెలంగాణలో మా ప్రభుత్వం అధికారలంలోకి వచ్చిన తరువాత కేంద్ర ప్రభత్వంతో తొలి ఎఫెక్స్ కమిటీ మీటింగ్ ఈ రోజు జరిగిందని, ఏది ఏమైనా తెలంగాణ రైతన్నలకు మంచి జరిగే విషయంలో ఎన్ని కష్టాలు ఎదురైనా కేంద్రం, ఆంధ్ర ప్రదేశ్ ఒక్కటై తెలంగాణ ప్రజలకు అన్యాయం చేస్తే మా ముఖ్య మంత్ర రేవంత్ రెడ్డి , సహచర మంత్రులు చూస్తూ ఊర్కోమని ఘాటుగా వ్యాక్యానించారు. తెలంగాణ రాష్ట్ర రైతుల పక్షాన ఎంత వరకైనా వెల్తామన్నారు. ఈ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర రైతుల ప్రయోజనాలకు కట్టు బడి ఉందని గుర్తు చేస్తున్నాం.



# ఉన్నత లక్ష్యాలే విజయానికి మార్గం

- లైఫ్ స్కిల్స్ ఓరియంటేషన్

**కామారెడ్డి,తెలంగాణ ముచ్చట్లు:**




మంజీరా డిగ్రీ మరియు పీజీ కళాశాలలో లైఫ్ స్కిల్ డెవలప్మెంట్ ఓరియెంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని అవి సాధించే దిశగా కృషి చేయాలని ఆహ్వానం పంపారు.

ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ కేశిరెడ్డి గురువేందర్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్‌కు పునాది వేసేలా నైపుణ్యాలను అభివృద్ధి చేయడం అత్యంత కీలకమన్నారు. ఈ విద్యాసంవత్సరం కోసం రిలయన్స్ ఫౌండేషన్ సహకారంతో కళాశాలలో ప్రత్యేక నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సత్యనారాయణ, రిలయన్స్ ఫౌండేషన్ ప్రతినిధులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.







# నిజాయితీతో ప్రజలకు సేవలందించి ఉన్నత స్థాయికి ఎదగాలి....

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

నిజాయితీతో ప్రజలకు సేవలందించి ఉన్నత స్థాయికి ఎదగాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సిఎస్సి శిక్షణ పొందుతున్న ఎస్.హెచ్.జి. మహిళలకు సూచించారు.

ఖమ్మం ఐ.టి. హబ్ లో నిర్వహిస్తున్న ఇందిరా మహిళా శక్తి డిజిటల్ ఇండియా మోడల్ సి.ఎస్.సి. శిక్షణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి బుధవారం సందర్శించారు. జిల్లాలో 153 మంది స్వశక్తి మహిళా సంఘాల సభ్యులకు శిక్షణలో భాగంగా మొదటి విడత 70 మందికి తరుణి హాట్ సెంటర్ లో శిక్షణ ఇవ్వగా, మిగతా వారికి ఐ.టి. హబ్ లో తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) ద్వారా ఈడిపి., ఐటీ స్కిల్స్ పైన శిక్షణ కల్పించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ కామన్ సర్వీస్ సెంటర్ శిక్షణ పూర్తి చేసుకుని గ్రామాలలో వ్యాపారవేత్తలుగా కెరియర్ ప్రారంభించ నున్న ప్రతి ఒక్కరికీ శుభాకాంక్షలు తెలిపారు. సాంకేతికత విపరీతంగా పెరిగిందని, ప్రస్తుతం ఫోన్ ద్వారా ప్రతి ఒక్కరికి టెక్నాలజీ అందుబాటులోకి వచ్చిందని, పట్టణాలకు మాత్రమే పరిమితం కాదని అన్నారు. కామన్ సర్వీస్ సెంటర్ సేవలను మరింత విస్తరించవచ్చని అన్నారు. ఆధార్ కార్డ్ అప్ డేట్, బ్యాంకింగ్ సేవలు, కేంద్ర ప్రభుత్వ పథకాలు, రవాణా టికెట్ బుకింగ్, పాస్ పోర్ట్ సేవలు , హెల్త్ కార్డ్ సేవలు వంటి అనేక రకమైన సేవలు మనం సిఎస్సి ద్వారా ప్రజలకు అందించవచ్చని అన్నారు.

కామన్ సర్వీస్ సెంటర్ తో పాటు జిరాక్స్ సెంటర్, జనరల్ స్టోర్స్ వంటివి ఏర్పాటు చేసి వ్యాపార విస్తరణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. జీవితంలో ఆటంకాలు వచ్చినప్పుడు అధైర్య పడకుండా ముందుకు సాగాలని అన్నారు. గ్రామంలో నిజాయితీతో ప్రజలకు సేవలు అందిస్తే వ్యాపారం క్రమంగా పెరుగుతోందని అన్నారు. శిక్షణ పొందిన ప్రతి ఒక్కరు జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని కలెక్టర్ తెలిపారు. సి.ఎస్.సి ద్వారా మొదటి విడత శిక్షణ పొందిన మహిళలు మాట్లాడుతూ సిఎస్సీ సెంటర్ ద్వారా గ్రామాల్లో విస్తృతంగా, సంతృప్తికరంగా సేవలు అందిస్తామని, దీంతో పాటు గ్రామాల్లో చిన్న వ్యాపారాలు ఏర్పాటు చేసుకునేందుకు బ్యాంకు లింకేజీ రుణాలు అందించడంలో సహకరించాలని అన్నారు.

అనంతరం సి.ఎస్.సి. దివస్ 16 సంవత్సరాల డిజిటల్ ఇన్ క్లూషన్ సందర్భంగా స్వయం సహాయక సంఘాల సభ్యులతో కలిసి జిల్లా కలెక్టర్ కేక్ కట్ చేసి, ఎస్.హెచ్.జి. మహిళలకు బయోమెట్రిక్ డివైస్ లు అందజేశారు.

ఈ కార్యక్రమంలో సి.ఎస్.సి. ప్రాజెక్టు మేనేజర్ బి. హరికృష్ణ కుమార్, టాస్క్ రీజనల్ మేనేజర్ అశోక్ కుమార్ నాయక్, ఖమ్మం ప్రాజెక్ట్ మేనేజర్ లు షేక్ ఫయాజ్, సురేష్ కుమార్, ఈడీపీ ట్రైనర్ బాలూ ప్రవరక్య, డిజి పే ఆధార్ సర్వీస్ మాస్టర్ ట్రైనర్ శ్రీనివాస్ కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ముంబైలో అందుబాటులోకి టెస్లా తొలి షోరూం..

విద్యుత్‌తో నడిచే వాహన తయారీ సంస్థ టెస్లా ఎట్టకేలకు భారత్‌లో అడుగుపెట్టింది. తన తొలి ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను ఆర్థిక రాజధాని ముంబైలో మంగళవారం ప్రారంభించింది. ఈ సందర్భంగా తన తొలి మాడల్ 'వై'ను ఆవిష్కరించింది. రూ.59.89 లక్షల ప్రారంభ ధరతో ఈ కారును అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ సందర్భంగా టెస్లా చీఫ్ ఇసాబెల్ ఫ్యాన్ మాట్లాడుతూ.. కస్టమర్లకు నూతన అనుభవాన్ని కల్పించాలనే ఉద్దేశంతో ముంబైలో ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను నెలకొల్పినట్టు, భవిష్యత్తుతో ముంబైతోపాటు ఢిల్లీలో నాలుగు చార్జింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయాలనుకుంటున్నట్టు చెప్పారు.

వై మాడల్ ప్రత్యేకతలు : ప్రారంభ ధర రూ.59.89 లక్షలు, గరిష్ఠంగా రూ.67.89 లక్షలుగా నిర్ణయించింది. సింగిల్ చార్జింగ్‌తో 500 కిలోమీటర్లు రియర్‌వీల్ మాడల్ ప్రయాణించనుండగా, లాంగ్‌రేంజ్ రియర్ వీల్ మాడల్ 622 కి.మీ. చైనాలోని షాంఘై ప్లాంట్లో తయారైన ఈ మాడల్‌ను దిగుమతి చేసుకొని భారత్‌లో విక్రయిస్తున్నది. ఈ మాడల్‌ను ముందస్తు బుకింగ్ చేసుకున్న కొనుగోలుదారులకు ఈ ఏడాది మూడు, నాలుగో త్రైమాసికాల్లో డెలివరీ చేయనున్నది. తొలి దశలో ఢిల్లీ, ముంబై, గురుగ్రామ్‌లలో డెలవరీ చేయనున్నది.




# ఎస్టీ పోస్ట్ మెట్రిక్ హాస్టల్లో విద్యార్థులకు సీట్లు కల్పించాలంటూ డిమాండ్

- హన్మకొండ అశోక్ కాలనీ హాస్టల్‌లో చోటు చేసుకుంటున్న సమస్యలపై గిరిజన విద్యార్థి సంఘం ఆవేదన

**హన్మకొండ,తెలంగాణ ముచ్చట్లు:**



అశోక్ కాలనీలోని ఎస్టీ పోస్ట్ మెట్రిక్ బాలుర హాస్టల్‌లో కొత్తగా చేరే గిరిజన విద్యార్థులకు సీట్లు కల్పించకుండా అధికారుల నిర్లక్ష్యంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గిరిజన విద్యార్థి సంఘం జిల్లా నాయకుడు లకావత్ చిరంజీవి ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ మేరకు విలేకరులతో మాట్లాడుతూ, హాస్టల్ సీటు కోసం అప్లై చేసిన విద్యార్థులకు సీట్లు కేటాయించకుండా, సమస్యలు ఎదుర్కొంటున్న విద్యార్థులను ఐటిడిఏ అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. అంబేద్కర్ భవనం సమీపంలోని అశోక్ కాలనీ హాస్టల్‌లో గదుల కొరత కారణంగా గత సంవత్సరం చేరిన విద్యార్థులకే సరిగా వసతి అందడం లేదని తెలిపారు.

గిరిజన కోచింగ్ సెంటర్ అభ్యర్థులు రాత్రి సమయంలో హాస్టల్ గదుల్లో ఉండడం వల్ల, రెగ్యులర్ విద్యార్థులు గదులు లేక ఇరుకైన పరిస్థితుల్లో ఉండాల్సి వస్తోందని చెప్పారు. సమస్యపై అధికారులకు పలు మార్లు వినతులు సమర్పించినప్పటికీ స్పందన లేదని అన్నారు.


హన్మకొండలో ఇంటర్మీడియట్, డిగ్రీ, పీజీ, ఐటీఐ, పాలిటెక్నిక్ విద్యార్థులు చదువుకోదలిచినప్పుడు హాస్టల్ సౌకర్యం లేకపోవడం వల్ల చదువు నుంచి వెనక్కి తగ్గే పరిస్థితులు ఏర్పడుతున్నాయని హెచ్చరించారు. అద్దెకు గదులు దొరకక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు.

ఐటిడిఏ అధికారులు ఎస్టీ విద్యార్థుల పట్ల చిన్నచూపుతో వ్యవహరిస్తూ, కోచింగ్ అభ్యర్థులను హాస్టల్‌కు పంపిస్తామన్న మాటలు సమంజసం కావని, అశోక్ కాలనీ హాస్టల్‌ను ఎవరికి నిర్మించారో స్పష్టత ఇవ్వాలన్నారు. విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకోవద్దని, వెంటనే అప్లై చేసిన విద్యార్థులకు సీట్లు కేటాయించి, సమస్యలు పరిష్కరించాలని ఐటిడిఏ పీవో, డీటీడీవోలకు విజ్ఞప్తి చేశారు.

# మహారాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం..




అనుమతులు లేని ఓలా ఎలక్ట్రిక్ షోరూమ్‌ల మూసివేతకు మహారాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. రాష్ట్రంలో ప్రస్తుతం 450 షోరూమ్‌లు ఉన్నాయి. అయితే, 90 శాతం షోరూమ్‌లల్లో వాహనాల నిల్వకు సంబంధించిన అనుమతులు లేవని సమాచారం. వాహనాల విక్రయాల పరంగా ఓలా ఎలక్ట్రిక్‌కు మహారాష్ట్ర కీలకం. దేశంలో అధిక శాతం ఓలా ఈవీ టూవీలర్‌ల అమ్మకాలు మహారాష్ట్రలోనే నమోదయ్యాయి. అయితే, షోరూమ్‌లకు వాణిజ్య సర్టిఫికేట్, ఇతర అనుమతులు లేని కారణంగా ఓలా ఎలక్ట్రిక్ ఇక్కట్లు ఎదుర్కొంటున్నట్టు తెలుస్తోంది. ఈవీ మార్కెట్‌లో ఓలాకు ఇప్పటికే ఎదురుగాలులు వీస్తున్నాయి. ఈ ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో కేవలం 60 వేల ఓలా ఎలక్ట్రిక్ వాహనాలే అమ్ముడుపోయాయి. మరోవైపు, టీవీఎస్, బజాజ్ వంటి సంస్థలు కూడా రంగంలోకి దిగడంతో ఎలక్ట్రిక్ మార్కెట్‌లో పోటీ తీవ్రమైంది. జూన్ నెల అమ్మకాల్లో ఈ రెండు సంస్థలు ఓలాను అధిగమించాయి. ఈ ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో ఓలా ఎలక్ట్రిక్ నష్టాలు రూ.347 కోట్ల నుంచి రూ.428 కోట్లకు పెరిగాయి. రెవెన్యూ కూడా దాదాపు రూ.828 కోట్లకు పడిపోయింది. అంతకుముందు ఏడాది లెక్కలతో పోలిస్తే ఇది దాదాపు 50 శాతం తక్కువ. ఓలా ఈవీ వాహనాల విక్రయాలు తగ్గడంతో పాటు ఇతర సంస్థల నుంచి పోటీ పెరగడం ఈ పరిస్థితికి కారణమని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. అయితే బ్లూమ్‌బర్గ్ అంచనా కంటే ఈసారి ఓలా ఎలక్ట్రిక్ నష్టాలు తక్కువగా ఉండటం సంస్థకు ఊరటనిచ్చే అంశం.





# లండన్‌లో ఘనంగా వరంగల్ ఎన్ఆర్ఐ ఫోరం బోనాల వేడుకలు

- ఈస్ట్ హాం మహాలక్ష్మి ఆలయంలో సంప్రదాయ బోనం
- న్యూహామ్ టౌన్ హాల్‌లో ప్రధాన కార్యక్రమం

**వరంగల్(లండన్)తెలంగాణ ముచ్చట్లు:**




విదేశాల్లో తెలంగాణ సంస్కృతిని పునర్జీవింపజేస్తూ, వరంగల్ ఎన్ఆర్ఐ ఫోరం (డబ్ల్యుఎన్ఎఫ్) ఆధ్వర్యంలో లండన్ బోనాల జాతర వైభవంగా నిర్వహించబడింది. ఈస్ట్ లండన్‌లోని ఈస్ట్ హాం మహాలక్ష్మి ఆలయంలో సంప్రదాయబద్ధంగా బోనాల పూజలతో వేడుకలు ప్రారంభమయ్యాయి. వెంకటేశ్వర్లు ఆలయ ప్రాంగణంలో బోనాలు మోసి, దీపారాధన నిర్వహించారు. అనంతరం భక్తులు న్యూహామ్ టౌన్ హాల్‌కు తరలించి ప్రధాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అమ్మవారి విగ్రహం, పూజా అలంకరణలు, దైవభక్తి భరితమైన వాతావరణం లండన్ వేదికను తెలంగాణ గుడివాడిలా మార్చేశాయి. ఈ వేడుకకు యూకేలోని వివిధ ప్రాంతాల నుంచి దాదాపు 2500 మంది ప్రవాస కుటుంబాలు హాజరయ్యాయి. కార్యక్రమంలో పోతురాజు విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

**సాంస్కృతిక క్షణాలు – సామాజిక చైతన్యం**

వేదికపై చిన్నారుల ప్రదర్శనలు, డప్పుల ధ్వనులు, సంగీత కార్యక్రమాలు, ప్రత్యేక అలంకరణలు - అన్నీ కలిపి హాల్‌ను ఉత్సవ వాతావరణంగా మార్చాయి. భక్తులు ప్రసాదం స్వీకరించి, భక్తిసంతృప్తిని పొందారు.

**అతిథుల ప్రసంగం – కమ్యూనిటీకు ప్రోత్సాహం**

కార్యక్రమానికి హాజరైన ఎంపీ స్టీఫెన్ టిమ్స్, లండన్ అసెంబ్లీ సభ్యుడు యున్మేశ్ దేశాయ్, కౌన్సిలర్ ఉదయ్ ఆరేటి తదితరులు వీఎన్ఎఫ్ సేవలను కొనియాడారు. ప్రవాస భారతీయుల పాత్రను ప్రశంసించారు. సంస్థ స్థాపకుడు కిరణ్ పసునూరి, ప్రస్తుత అధ్యక్షుడు శ్రీధర్ నీలా నాయకత్వాన్ని గుర్తించారు.

**విజయం వెనుక టీం సమర్పణ**

ఈ వేడుక విజయవంతంగా జరిగేందుకు రమణ సధినేని, జయంత్ వడ్డిరాజు, ప్రవీణ్ బిట్లా, కల్పనా గై, మేరీ ఈగ, సాయి కిరణ్, వంశీ మునిగంటి, భాస్కర్ పిట్టాలా, మధు, నాగ ప్రశాంతి వంటి కోర్ టీం సభ్యులు, వాలంటీర్లు నిరంతర శ్రమ పెట్టారు. ముఖ్యంగా అంధ పాఠశాల దత్తత వంటి సామాజిక కార్యక్రమాలతో వీఎన్ఎఫ్ సేవా దృక్పథాన్ని చాటింది.


# బీఎస్ఎన్ఎల్ ఉత్తమ ప్లాన్స్..!




బీఎస్ఎన్ఎల్ తక్కువ ధరల్లో రీఛార్జ్ ప్లాన్స్‌ను తీసుకువస్తోంది. ప్రైవేట్ టెలికాం కంపెనీల రీఛార్జ్ ధరలు పెరిగిన తర్వాత లక్షలాది మంది వినియోగదారులు బీఎస్ఎన్ఎల్ వైపు మొగ్గు చూపుతున్నారు. ఎలాంటి ధరలను పెంచకుండా 4జీ, 5జీ సేవలను అందుబాటులోకి తీసుకువస్తోంది. ప్రైవేట్ టెలికాం కంపెనీలు తమ రీఛార్జ్ ప్లాన్‌లను ఖరీదైనవిగా మార్చినప్పటి నుండి ప్రభుత్వ యాజమాన్యంలోని టెలికాం కంపెనీ బీఎస్ఎన్ఎల్ మిలియన్ల మంది వినియోగదారులకు ఇష్టమైన టెలికాం కంపెనీగా మారింది. ప్రభుత్వ టెలికాం కంపెనీలు ఎల్లప్పుడూ తమ బడ్జెట్ స్నేహపూర్వక ప్లాన్‌లకు ప్రజాదరణ పొందాయి. ఇప్పుడు బీఎస్ఎన్ఎల్ తన కస్టమర్ల కోసం రెండు గొప్ప వార్షిక ప్రీపెయిడ్ ప్లాన్‌లను ప్రవేశపెట్టింది. ఇవి డేటా, అపరిమిత కాలింగ్, రోజువారీ ఎస్ఎంఎస్ సదుపాయాలతో చాలా తక్కువ ధరకు అందిస్తున్నాయి. ఈ ప్లాన్‌ల ధర రూ.1,515, రూ. 1,499. ఇందులో మీ సగటు నెలవారీ ఛార్జీ కేవలం రూ. 127. బీఎస్ఎన్ఎల్ రూ.1,515 ప్లాన్ : ఈ ప్లాన్‌లో మీరు ఒక సంవత్సరం చెల్లుబాటును పొందుతారు. అంటే పూర్తి 365 రోజులు. అలాగే ఈ ప్లాన్‌లో వినియోగదారులు రోజుకు 2జీబీ హైస్పీడ్ డేటాను పొందుతారు. ఇది మాత్రమే కాకుండా, ఈ ప్లాన్ అపరిమిత వాయిస్ కాలింగ్ సౌకర్యం, రోజుకు 100 ఎస్ఎంఎస్‌లను కూడా అందిస్తుంది. ఈ ప్లాన్‌లో ఎలాంటి ఓటీటీ సబ్‌స్క్రిప్షన్ లేనప్పటికీ, వినియోగదారులు ఏడాది పొడవునా మొత్తం 720జీబీ డేటాను పొందుతారు. ఈ రూ.1,515 ప్లాన్‌ను 12 నెలలుగా విభజిస్తే నెలవారీ ఖర్చు కేవలం రూ.126.25 అవుతుంది. అంటే దాదాపు రూ.127 చెల్లించడం ద్వారా మీరు ఒక సంవత్సరం పాటు రీఛార్జ్ ఒత్తిడి నుండి విముక్తి పొందవచ్చు. మీరు ప్రతి నెలా రీఛార్జ్ చేయడం కష్టంగా భావిస్తే, నిరంతర కాలింగ్, ఇంటర్నెట్ ప్రయోజనాలను కోరుకుంటే ఇది మీకు ఉత్తమ రీఛార్జ్ ప్లాన్ కావచ్చు.

ఈ రూ.1,515 ప్లాన్‌ను 12 నెలలుగా విభజిస్తే నెలవారీ ఖర్చు కేవలం రూ.126.25 అవుతుంది. అంటే దాదాపు రూ.127 చెల్లించడం ద్వారా మీరు ఒక సంవత్సరం పాటు రీఛార్జ్ ఒత్తిడి నుండి విముక్తి పొందవచ్చు. మీరు ప్రతి నెలా రీఛార్జ్ చేయడం కష్టంగా భావిస్తే, నిరంతర కాలింగ్, ఇంటర్నెట్ ప్రయోజనాలను కోరుకుంటే ఇది మీకు ఉత్తమ రీఛార్జ్ ప్లాన్ కావచ్చు. బీఎస్ఎన్ఎల్ రూ.1,499 ప్లాన్ : ఈ ప్లాన్‌లో మీరు 336 రోజులు చెల్లుబాటు పొందుతారు. అంటే ఒక సంవత్సరం కన్నా కొంచెం తక్కువ. అలాగే ఈ ప్లాన్ మొత్తం 24జీబీ డేటాను అందిస్తోంది. కానీ ఇది మొత్తం చెల్లుబాటు వరకు ఉంటుంది. అంటే, మీరు ప్రతిరోజూ కాకుండా మొత్తం మీద 24జీబీల డేటా మాత్రమే పొందుతారు. దీనితో పాటు ఈ ప్లాన్ అపరిమిత కాలింగ్‌ను కూడా అందిస్తోంది. అలాగే రోజుకు 100 ఎస్ఎంఎస్ సౌకర్యాన్ని కూడా పొందుతారు.

# అంబానీ సంచలన నిర్ణయం..!




దాదాపు 70 శాతం భారతీయ కుటుంబాలకు టీవీ ఉంది. కానీ 15 శాతం మందికి మాత్రమే కంప్యూటర్ ఉంది. జియోపీసీ కంప్యూటింగ్‌ను చౌకగా, సులభంగా చేయగలదు. ముఖ్యంగా గ్రామీణ, తక్కువ ఆదాయ కుటుంబాలకు ఉపయోగకరంగా ఉండనుంది. అలాగే రిలయన్స్... భారతదేశంలోని ప్రతి ఇంటికి కంప్యూటర్లను తీసుకువస్తామని హామీ ఇచ్చే జియోపీసీ సేవను ప్రారంభించడం ద్వారా రిలయన్స్ జియో మరో పెద్ద అడుగు వేసింది. ఈ సేవ జియో సెట్ టాప్ బాక్స్ ద్వారా పని చేస్తుంది. అలాగే వెబ్ బ్రౌజింగ్, ఆన్‌లైన్ తరగతులకు హాజరు కావడం, ఆఫీస్ యాప్‌లను ఉపయోగించడం వంటి రోజువారీ కంప్యూటింగ్ పనుల కోసం రూపొందించారు.

జియోపీసీ అంటే ఏమిటి..? : జియోపీసీ అనేది మీ టీవీని కంప్యూటర్‌గా మార్చే వర్చువల్ డెస్క్‌టాప్ సేవ. దీని కోసం మీకు జియో సెట్ టాప్ బాక్స్, అనుకూలమైన టీవీ, కీబోర్డ్‌మౌస్ మాత్రమే అవసరం. జియోపీసీ మైక్రోసాఫ్ట్ కి ఓపెన్ సోర్స్ ప్రత్యామ్నాయమైన లైబర్ ఆఫీస్ వస్తుంది. మైక్రోసాఫ్ట్ యాప్‌లు స్థానికంగా మద్దతు ఇవ్వనప్పటికీ, మీరు వాటిని బ్రౌజర్ ద్వారా యాక్సెస్ చేయవచ్చు. కెమెరా, ప్రింటర్ వంటి పరికరాలకు ప్రారంభ దశలో మద్దతు లేదు. కానీ సిస్టమ్ ప్రాథమిక ఉపయోగం కోసం సిద్ధంగా ఉంది. జియోపీసీ ని ఎలా ఉపయోగించాలి..? : టీవీ, జియో సెట్ టాప్ బాక్స్ ఆన్ చేయండి. యాప్స్ విభాగానికి వెళ్లి జియోపీసీ యాప్‌ను ఓపెన్ చేయండి. యూఎస్‌బీ లేదా బ్లూటూత్ కీబోర్డ్‌మౌస్‌ను సెట్ టాప్ బాక్స్‌కు కనెక్ట్ చేయండి. జియోపీసీ ఖాతాను సెటప్ చేసి మీ వివరాలను పూరించండి. "ఇప్పుడే ప్రారంభించు" పై క్లిక్ చేయడం ద్వారా జియోపీసీ ని ఉపయోగించడం ప్రారంభించండి.

ఎంత ఖర్చవుతుంది..? : జియోపీసీని ఉపయోగించడానికి కస్టమర్లు జియో సబ్‌స్క్రిప్షన్ ప్లాన్‌ను ఎంచుకోవచ్చు లేదా రూ. 5,499 వన్‌టైమ్ ఫీజు చెల్లించడం ద్వారా దాన్ని యాక్సెస్ చేయవచ్చు. ప్రస్తుతం ఈ సేవ ఉచిత ట్రయల్ అందించనుంది. ఈ సేవతో రిలయన్స్ జియో మరోసారి తన వ్యవస్థను బలోపేతం చేస్తోంది. జియో ఈ చర్య డిజిటల్ ఇండియా, రిమోట్ వర్కింగ్/లెర్నింగ్‌ను కూడా వేగవంతం చేస్తుంది. ఎవరు ప్రయోజనం పొందుతారు..? : టెక్‌క్రంచ్ నివేదిక ప్రకారం.. జియో తన 488 మిలియన్ల వినియోగదారులను మరింత పెంచుకోవడమే లక్ష్యంగా పెట్టుకుంది. కంప్యూటర్ యాక్సెస్ చాలా తక్కువగా ఉన్న ప్రాంతాల్లో ఈ సేవ గేమ్‌ఛేంజర్‌గా ఉంటుందని కౌంటర్ పాయింట్ రీసెర్చ్‌కు చెందిన తరుణ్ పాఠక్ అన్నారు. దాదాపు 70 శాతం భారతీయ కుటుంబాలకు టీవీ ఉంది. కానీ 15 శాతం మందికి మాత్రమే కంప్యూటర్ ఉంది. జియోపీసీ కంప్యూటింగ్‌ను చౌకగా, సులభంగా చేయగలదు. ముఖ్యంగా గ్రామీణ, తక్కువ ఆదాయ కుటుంబాలకు ఉపయోగకరంగా ఉండనుంది.

# క్రెడిట్ కార్డులే దిక్కు థింక్360.ఏఐ సర్వే వెల్లడి



దేశంలో క్రెడిట్ కార్డుల సంస్కృతి పెరిగిపోతోంది. చేతిలో చిల్లిగవ్వ లేక పోయినా.. జేబులో క్రెడిట్ కార్డు ఉంటే చాలు ఎడాపెడా ఖర్చు పెట్టేస్తున్నారు. బడా బాబులేగాక, చిరుద్యోగులు, స్వయం ఉపాధిలో ఉన్న వ్యక్తులకు సైతం ఇప్పుడు క్రెడిట్ కార్డు నిత్యావసరమైంది. థింక్ 360.ఏఐ అనే సంస్థ గత ఏడాది కాలంగా దాదాపు 20,000 మంది చిరుద్యోగులు, స్వయం ఉపాధిలో ఉన్న వ్యక్తుల ఆర్థిక ప్రవర్తనను సర్వే చేసి..ఈ మేరకు ఒక నివేదిక విడుదల చేసింది. చిరుద్యోగుల్లో నెలకు రూ.50,000 కంటే తక్కువ జీతం ఉన్న వారి ఖర్చుల తీరుతెన్నులను ఇందుకోసం పరిగణనలోకి తీసుకుంది.

సర్వే ముఖ్యాంశాలు నెలవారీ ఖర్చులను క్రెడిట్ కార్డుల ద్వారా చెల్లిస్తున్న93 శాతం మంది చిరుద్యోగులు. స్వయం ఉపాధిలో ఉన్న వ్యక్తుల్లోనూ 85 శాతం మందికి నెలవారీ ఖర్చుల చెల్లింపులకు క్రెడిట్ కార్డులే గతి. 'బై నౌ పే లేటర్' (బీఎన్‌పీఎల్) విధానం పట్ల ఆకర్షితులైన 18 శాతం మంది స్వయం ఉపాధి వ్యక్తులు. అదే బాటలో 15% మంది చిరుద్యోగులు. గిగ్ వర్కర్లతో పాటు అందరికీ తప్పనిసరి అవసరంగా మారిన క్రెడిట్ కార్డులు, బీఎన్‌పీఎల్ విధానం. 202223 ఆర్థిక సంత్సరంలో కొత్తగా మంజూరు చేసిన వ్యక్తి గత రుణాల్లో 72 శాతం (సుమారు రూ.92,000 కోట్లు) వాటా ఫిన్‌టెక్ కంపెనీలదే.


# టాటా ఎలక్ట్రిక్ వాహనలపై భారీ ఆఫర్లు...




భారతదేశపు ప్రముఖ వాహన తయారీ సంస్థ టాటా మోటార్స్, తమ ఎలక్ట్రిక్ వాహన శ్రేణిపై ఆకర్షణీయమైన రాయితీలను ప్రకటించింది. జూలై 2025 నెలకి ప్రత్యేకంగా అందించే ఈ ఆఫర్లలో భాగంగా, హారియర్ ఈవీ, నెక్సాన్ ఈవీ వంటి మోడళ్లపై గణనీయమైన తగ్గింపులు లభిస్తున్నాయి. విద్యుత్ వాహనాలను కొనుగోలు చేయాలనుకునే వారికి ఇది ఒక సువర్ణావకాశం. డీలర్‌షిప్‌లు, ప్రాంతాలను బట్టి ఈ ఆఫర్లు మారవచ్చు. ఎక్స్ఛేంజ్ బోనస్, లాయల్టీ ప్రయోజనాలతో కూడిన ఈ రాయితీలు, దేశంలో ఈవీల విస్తరణకు మరింత ఊతం ఇస్తాయని టాటా మోటార్స్ ఆశిస్తుంది. ఈ ఆఫర్ల పూర్తి వివరాలు ఇప్పుడు చూద్దాం.

టాటా మోటార్స్, 2025 జూలై నెలకు గాను తమ ఎలక్ట్రిక్ వాహనాలపై ప్రత్యేక రాయితీలను ప్రకటించింది. ఈ ఆఫర్లలో, సరికొత్త టాటా హారియర్ ఈవీకి రూ.1 లక్ష వరకు లాయల్టీ బోనస్ లభిస్తుంది. అయితే, ఈ గణనీయమైన తగ్గింపు కేవలం ఇప్పటికే టాటా ఈవీలు కలిగి ఉన్న వినియోగదారులకు మాత్రమే వర్తిస్తుంది. ఇది ప్రస్తుతం టాటా ఈవీని ఉపయోగిస్తూ, మరో కొత్త టాటా ఈవీని కొనుగోలు చేయాలని భావిస్తున్న వారికి సంస్థ అందిస్తున్న ఒక ప్రత్యేక ప్రోత్సాహం. దేశంలో అత్యంత ప్రజాదరణ పొందిన టాటా నెక్సాన్ ఈవీపై రూ.30,000 వరకు డిస్కౌంట్ ఇస్తున్నారు. ఈ రాయితీలో ఎక్స్ఛేంజ్ బోనస్, లాయల్టీ ప్రయోజనాలు ఉంటాయి. అంతేకాకుండా, నెక్సాన్ ఈవీ కొనుగోలుదారులకు టాటా పవర్ ఛార్జింగ్ స్టేషన్లలో ఆరు నెలల పాటు (1,000 యూనిట్ల వరకు) ఉచిత పబ్లిక్ ఛార్జింగ్ సదుపాయం కూడా అందుబాటులో ఉంది. ఇది ఈవీ వినియోగదారులకు ఒక ముఖ్యమైన ప్రయోజనం. ఎంట్రీలెవల్ ఈవీ విభాగంలో, టాటా టియాగో ఈవీ లాంగ్ రేంజ్, టాటా పంచ్ ఈవీ మోడల్స్‌పై సైతం ఆకర్షణీయమైన ఆఫర్లు ఉన్నాయి. ఈ వాహనాలపై రూ.20,000 నగదు తగ్గింపు, అదనంగా రూ.20,000 ఎక్స్ఛేంజ్ బోనస్ అందిస్తున్నారు. అయితే, ఈ రెండు మోడల్స్‌కు ఉచిత పబ్లిక్ ఛార్జింగ్ ఆఫర్లు వర్తించవు. ఈ అన్ని రాయితీలు జూలై 2025 నెలకు మాత్రమే పరిమితం. డీలర్‌షిప్‌లు, ప్రాంతాన్ని బట్టి ఈ డిస్కౌంట్‌లు, ఇతర ప్రయోజనాలలో స్వల్ప మార్పులు ఉండవచ్చు. ఈ ప్రోత్సాహకాలతో, టాటా మోటార్స్ భారతదేశంలో ఎలక్ట్రిక్ వాహనాల విక్రయాలను మరింతగా పెంచాలని, పర్యావరణహిత రవాణాను ప్రోత్సహించాలని లక్ష్యంగా పెట్టుకుంది.

# తగ్గిన పెట్రోల్, డీజిల్ ధరలు..?




కొన్ని నగరాల్లో ధరలు చౌకగా మారగా, మరికొన్ని నగరాల్లో ధరలు ఖరీదైనవిగా మారాయి. ఇంటి నుండి బయలుదేరే ముందు ఖచ్చితంగా ఒకసారి పెట్రోల్, డీజిల్ ధరలను తనిఖీ చేయండి. అయితే ధరలు అన్ని ప్రాంతాల్లో తగ్గాయనుకుంటే పొరపాటు. ప్రపంచ మార్కెట్లో ముడి చమురు ధరలు స్వల్పంగా తగ్గడం భారతదేశ రిటైల్ మార్కెట్‌ను కూడా ప్రభావితం చేసింది. ప్రభుత్వ చమురు కంపెనీలు ప్రతిరోజు కు కొత్త పెట్రోల్, డీజిల్ ధరలను విడుదల చేశాయి. కొన్ని నగరాల్లో ధరలు చౌకగా మారగా, మరికొన్ని నగరాల్లో ధరలు ఖరీదైనవిగా మారాయి. ఇంటి నుండి బయలుదేరే ముందు ఖచ్చితంగా ఒకసారి పెట్రోల్, డీజిల్ ధరలను తనిఖీ చేయండి. అయితే ధరలు అన్ని ప్రాంతాల్లో తగ్గాయనుకుంటే పొరపాటు. తెలుగు రాష్ట్రాల్లో ధరలు యధివిధాగా కొనసాగుతున్నాయి. తగ్గిన ధరలు నోయిడాలో మాత్రమే. మరికొన్ని ప్రాంతాలలో స్వల్పంగా పెరిగాయి. చమురు కంపెనీల డేటా ప్రకారం.. నోయిడాలో పెట్రోల్ ధర లీటరుకు 18 పైసలు తగ్గి రూ.94.75కి, డీజిల్ ధర 19 పైసలు తగ్గి రూ.87.78కి చేరుకుంది. అయితే, ఘజియాబాద్‌లో పెట్రోల్ ధర 19 పైసలు పెరిగి రూ.94.64కి, డీజిల్ ధర 21 పైసలు పెరిగి రూ.87.41కి చేరుకుంది. బీహార్ రాజధాని పాట్నాలో పెట్రోల్ ధర 28 పైసలు పెరిగి రూ.105.43కి, డీజిల్ ధర 27 పైసలు పెరిగి రూ.91.69కి చేరుకుంది. అదే సమయంలో ఢల్లీ, ముంబై, చెన్నై, కోల్‌కతా వంటి పెద్ద నగరాల్లో ఈరోజు పెట్రోల్, డీజిల్ ధరల్లో ఎటువంటి మార్పు లేదు.

ఢల్లీ పెట్రోల్ రూ. 94.72, డీజిల్ లీటరుకు రూ. 87.62

ముంబై లీటర్ పెట్రోల్ ధర రూ. 103.44 ఉండగా, డీజిల్ లీటరు ధర రూ. 89.97.

చెన్నై పెట్రోల్ లీటర్‌కు రూ. 100.76, డీజిల్ లీటరుకు రూ. 92.35.

కోల్‌కతా లీటర్ పెట్రోల్ రూ. 104.95, డీజిల్ లీటరుకు రూ. 91.76.

హైదరాబాద్ లీటర్ పెట్రోల్ ధర రూ.107.46 ఉండగా, రూ.96.70 ఉంది.

గత 24 గంటల్లో ముడి చమురు ధర స్వల్పంగా తగ్గింది. బ్రెంట్ ముడి చమురు బ్యారెల్‌కు 69.01, డబ్ల్యూటీఐ బ్యారెల్‌కు %వి%66.76 వద్ద ట్రేడవుతోంది. ప్రపంచ మార్కెట్లో డిమాండ్, సరఫరా కారణంగా ఈ పతనం జరిగింది.

ధరల్లో తేడా ఎందుకు ఉంటుంది..? : ప్రతి ఉదయం 6 గంటలకు కొత్త పెట్రోల్, డీజిల్ ధరలు అప్‌డేట్ చేస్తారు. ఎక్సైజ్ సుంకం, డీలర్ కమిషన్, వ్యాట్, ఇతర ఛార్జీలు జోడిరచడం వలన, ధరలు అసలు ధర కంటే దాదాపు రెట్టింపు అవుతాయి. పెట్రోల్, డీజిల్ చాలా ఖరీదైనవిగా కనిపించడానికి ఇదే కారణం. ప్రపంచ మార్కెట్లో ముడి చమురు ధరలు, రూపాయి విలువ కూడా ఈ రేట్లను ప్రభావితం చేస్తాయి. ముడి చమురు చౌకగా ఉంటే, కొన్ని నగరాల్లో ఉపశమనం ఉండవచ్చు. కానీ పన్నుల కారణంగా పూర్తి ప్రయోజనం అందుబాటులో లేదు.

# ప్రజల్ని పీల్చిపిప్పి చేస్తున్న పన్ను పోటు..!

- **గత 11 ఏండ్లలో 274 శాతం పెరుగుదల**
- **దేశంలో ఏటా ప్రత్యక్ష పన్ను వసూళ్లు పైపైకి..**
- **వార్షిక వసూళ్లు రూ.7 లక్షల కోట్ల నుంచి 27 లక్షల కోట్ల వరకు ఎగిసిన వైనం**




కేంద్రంలోని నరేంద్ర మోదీ సర్కారు పన్నులతో ప్రజల్ని పీల్చిపిప్పి చేస్తున్నది. 11 ఏండ్ల క్రితం గద్దెనెక్కిన ఈ ప్రభుత్వ పెద్దలు.. పన్ను పోటును మరింత పదునెక్కించారు మరి. ఈ దశాబ్దానికిపైగా కాలంలో దేశంలో ప్రత్యక్ష పన్ను వసూళ్లు ఏకంగా 274 శాతం పెరిగిపోయాయంటే పన్నుల భారం ఏ స్థాయిలో ఎక్కువైందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. కాంగ్రెస్ నేతృత్వంలోని గత యూపీఏ సర్కారు హయాంలో చివరి ఆర్థిక సంవత్సరమైన 201314లో రూ.7.22 లక్షల కోట్లుగా ప్రత్యక్ష పన్నుల వసూళ్లుంటే.. గత ఆర్థిక సంవత్సరం (202425) రూ.27.03 లక్షల కోట్లుగా ఉన్నాయి. కొత్త పన్ను విధానంతో.. : కొత్త ఆదాయ పన్ను విధానంతో పన్ను మినహాయింపులు, కోతలకు తావు లేకుండా చేశారని కేంద్ర ప్రభుత్వంపై పలువురు ఆర్థిక నిపుణులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. పాత పన్ను విధానంలో సేవింగ్స్‌కు, పెట్టుబడులకు ప్రాధాన్యత ఉండేదని, దీంతో దేశం పొదుపు దిశగా నిర్మాణాత్మకంగా అడుగులేసిందని పేర్కొంటున్నారు. అయితే ప్రతీ బడ్జెట్‌లో పాత పన్ను విధానానికి స్వస్తి పలికేలా.. కొత్త పన్ను విధానంలోనే మార్పులు చేస్తున్నారని, ఇది సరికాదన్న అభిప్రాయాన్ని వెలిబుచ్చుతున్నారు. ఖజానాను నింపుకోవడానికి ప్రజలపై పన్నుల భారాన్ని మోపడం తగదని చెప్తున్నారు. నిజానికి వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) వసూళ్లు కూడా ఏటేటా పెరుగుతూపోతున్న సంగతి విదితమే. దీంతో అటు ప్రత్యక్ష, ఇటు పరోక్ష పన్నుల్ని ప్రజానీకం నుంచి సర్కారు పిండుకుంటున్నట్టవుతున్నది. రిఫండ్స్ విషయానికొస్తే.. : ఈ 11 ఏండ్లలో రిఫండ్స్ కూడా 474 శాతం పెరిగినట్టు కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు చెప్తున్నది. 201314లో రూ.83,008 కోట్లుగా ఉన్న రిఫండ్స్.. 202425లో రూ.4,76,743 కోట్లుగా ఉన్నట్టు తేలింది. 2014 నుంచి ఇప్పటిదాకా చూసినైట్టెతే ఐటీ రిటర్న్స్ దాఖలుచేసేవారు 133 శాతం పెరిగారు. 202425లో 8.89 కోట్లకుపైగా ట్యాక్స్‌పేయర్స్ ఆదాయ పన్ను (ఐటీ) రిటర్నులను దాఖలు చేశారు. 201314లో 3.8 కోట్లుగానే ఉన్నారు. కాగా, గత 202425 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 1 నుంచి జూలై 10 వరకు రిఫండ్స్ అనంతరం నికర ప్రత్యక్ష పన్నుల ఆదాయం రూ.73,893 కోట్లుగా ఉన్నది. ప్రస్తుత 202526 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 1 నుంచి జూలై 10దాకా రూ.1.02 లక్షల కోట్లుగా నమోదైంది. ప్రత్యక్ష పన్ను వసూళ్లు ఈసారి రూ.6.65 లక్షల కోట్లుగా, పోయినసారి రూ.6.44 లక్షల కోట్లుగా ఉన్నాయి. ఏడాది క్రిందటితో పోల్చితే 3.17 శాతం పెరిగాయి.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# త్వరలో చైనా పర్యటనకు ప్రధాని మోదీ

- గల్వాన్‌లో సైనికుల ఘర్షణల తర్వాత మళ్లీ తొలిసారిగా చైనాకు...
- ఎస్‌సీఓ సదస్సుకు ప్రధాని హాజరుకానున్నట్లు సమాచారం
- చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌తో ప్రధాని మోదీ ద్వైపాక్షిక చర్చలు జరిపే అవకాశం



ప్రధాని మోదీ అతి త్వరలో చైనాలో పర్యటించనున్నారా చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌తో చర్చలు జరపనున్నారా? అంటే జాతీయ మీడియా కథనాలు అవుననే అంటున్నాయి. గతంలో లద్దాఖ్ సరిహద్దుల్లో సైనికుల మధ్య జరిగిన ఘర్షణతో రెండు దేశాల మధ్య సంబంధాలు స్తంభించిపోయాయి. ఈ నేపథ్యంలో భారత్‌చైనాల మధ్య దౌత్య సంబంధాలను పునరుద్ధరించేందుకు ఇరు దేశాలు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ తరుణంలో త్వరలో భారత ప్రధాని నరేంద్రమోదీ చైనా పర్యటనకు వెళ్లనున్నట్లు జాతీయ మీడియా కథనాలు స్పష్టం చేస్తున్నాయి. ఆగస్టులో జరిగే ఎస్‌సీఓ సదస్సుకు ప్రధాని హాజరుకానున్నట్లు తెలుస్తోంది. ఆగస్టు 31సెప్టెంబరు 1 తేదీల్లో తియాంజిన్ వేదికగా షాంఘై కో ఆపరేషన్ ఆర్గనైజేషన్ హైలెవల్ మీటింగ్ జరగనుంది. ఈ భేటీలో రష్యా అధినేత వ్లాదిమిర్ పుతిన్ సహా ఇతర దేశాధినేతలు పాల్గొనబోతున్నట్లు తెలుస్తోంది. బీజింగ్ పర్యటనలో భాగంగా చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌తో ప్రధాని మోదీ ద్వైపాక్షిక చర్చలు జరిపే అవకాశం ఉన్నట్లు సమాచారం. గతేడాది అక్టోబరులో రష్యాలో జరిగిన బ్రిక్స్ సదస్సులో మోదీ, షీ జిన్‌పింగ్ ముఖాముఖీగా సమావేశమయ్యారు. 2020 తర్వాత నుంచి చైనాలో ప్రధాని మోదీ పర్యటించబోతుండటం మళ్లీ ఇప్పుడే. ప్రధాని మోదీ 2015లో తొలిసారిగా బీజింగ్‌కు వెళ్లారు. ఇప్పటివరకు ఐదుసార్లు ఆ దేశంలో పర్యటించారు. అయితే, ఐదేళ్ల క్రితం తూర్పు లద్దాఖ్‌లోని గల్వాన్ లోయలో ఇరుదేశాల మధ్య సైనికుల ఘర్షణ జరిగింది.

దీంతో ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాలు దెబ్బతిన్నాయి. వీటిని పునరుద్ధరించేందుకు ఇప్పుడు చర్చలు జరుగుతున్నాయి. ఈ క్రమంలోనే ఇటీవల భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ చైనాలో పర్యటించి జిన్‌పింగ్‌తో భేటీ అయ్యారు. ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాల్లో ఇటీవలి పరిణామాల గురించి వీరివురూ చర్చించారు. ఎస్‌సీఓ సభ్య దేశాల విదేశాంగ మంత్రుల సదస్సులో జైశంకర్ ప్రసంగించారు. జమ్మూకశ్మీర్‌ను పర్యాటకంగా దెబ్బతీసి, మతపరమైన విభజన తెచ్చేందుకే పహల్గాంలో ఉగ్రవాదులు దాడి చేశారని.. పాక్, చైనా మంత్రుల సమక్షంలోనే తెలిపారు.

# అగ్రరాజ్యంలో కరోనా కలకలం

- అమెరికాలో కరోనా కొత్త వేరియంట్లు
- ప్రస్తుతం యూఎస్ లో వేసవి సెలవులు...
- జోరుగా ప్రయాణాలు చేస్తున్న ప్రజలు
- వేగంగా వ్యాపిస్తున్న కరోనా వైరస్




యావత్ ప్రపంచాన్ని కరోనా మహమ్మారి ఎంతగా వణికించిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. లక్షలాది మంది ఈ వైరస్ భూతం బారినపడి ప్రాణాలు కోల్పోయారు. సకాలంలో వ్యాక్సిన్లు రావడంతో ప్రపంచ దేశాలు ఊపిరి పీల్చుకున్నాయి. లేకుంటే మరింత జన నష్టం సంభవించేది. తాజాగా అమెరికాలో కరోనా వైరస్ మరోసారి కలకలం సృష్టిస్తోంది. గత కొన్ని రోజులుగా అగ్రరాజ్యంలో కరోనా బారిన పడుతున్న వారి సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. ప్రస్తుతం అమెరికాలో వేసవి కాలం కావడంతో, సెలవులను ఆస్వాదించేందుకు ప్రజలు పెద్ద ఎత్తున ప్రయాణాలు చేస్తున్నారు. తీర ప్రాంతాలు, పర్యాటక ప్రదేశాలకు తరలిపోవడం వల్ల వైరస్ వేగంగా వ్యాపిస్తోందని సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ (సీడీసీ) వెల్లడిరచింది. ముఖ్యంగా ఫ్లోరిడా, టెక్సాస్, కాలిఫోర్నియా, ఒహియో వంటి రాష్ట్రాల్లో కేసుల సంఖ్య అధికంగా ఉండటంతో అధికారులు అప్రమత్తమయ్యారు. సీడీసీ నివేదిక ప్రకారం, ఎన్బీ.1.8.1 మరియు ఎక్స్ఎఫ్ జీ అనే కొత్త వేరియంట్లు ప్రస్తుతం అమెరికాలో వ్యాప్తిలో ఉన్నాయి. ఈ కొత్త వేరియంట్ల ప్రభావం వల్ల గొంతు నొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు, గుండె బరువుగా ఉండటం వంటి లక్షణాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. వైరస్ వ్యాప్తిని అరికట్టడానికి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు, గుండె బరువుగా ఉండటం వంటి లక్షణాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. వైరస్ వ్యాప్తిని అరికట్టడానికి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. ఏమైనా అనుమానిత లక్షణాలు కనిపిస్తే వెంటనే కరోనా పరీక్షలు చేయించుకోవాలని, తద్వారా వైరస్ వ్యాప్తిని నియంత్రించవచ్చని తెలిపారు. ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని, రద్దీ ప్రదేశాలకు వెళ్లినప్పుడు మాస్కులు ధరించాలని, సాధ్యమైనంత వరకు సామాజిక దూరాన్ని పాటించాలని అధికారులు కోరుతున్నారు. ఈ పరిణామాలపై అప్రమత్తంగా ఉండాలని ప్రజలను కోరుతున్నారు.



# జమ్మూకశ్మీర్ అంశంపై మోదీకి లేఖ

- జమ్మూకశ్మీర్ కు పూర్తి రాష్ట్ర హోదాను పునరుద్ధరించాలని కోరిన రాహుల్, ఖర్గే
- లద్ధఖ్ ను రాజ్యాంగంలోని 6వ షెడ్యూల్ కింద చేర్చాలని విన్నపం
- జమ్మూకశ్మీర్ ప్రజల అభ్యర్థన న్యాయసమ్మతమైనదని వ్యాఖ్య

ప్రధాని మోదీకి కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ లేఖ రాశారు. ఈ నెల 21న ప్రారంభమయ్యే పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో జమ్మూకశ్మీర్ కు పూర్తి స్థాయి రాష్ట్ర హోదాను పునరుద్ధరించాలని కోరారు. లధఖ్ కేంద్ర పాలిత ప్రాంతాన్ని రాజ్యాంగంలోని 6వ షెడ్యూల్ కింద చేర్చాలని డిమాండ్ చేశారు. జమ్ముకశ్మీర్ కు రాష్ట్ర హోదాను పునరుద్ధరిస్తామని గతంలో మీరు హామీ ఇచ్చారని రాహుల్, ఖర్గే గుర్తు చేశారు. గత ఐదేళ్లుగా జమ్మూకశ్మీర్ ప్రజలు పూర్తి రాష్ట్ర హోదా కోసం డిమాండ్ చేస్తున్నారని అన్నారు. వారి అభ్యర్థన న్యాయసమ్మతమైనదని చెప్పారు. గతంలో కేంద్ర పాలిత ప్రాంతాలకు రాష్ట్ర హోదా ఇచ్చిన సందర్భాలు ఉన్నాయని... జమ్మూకశ్మీర్ విషయంలో ఆలస్యం చేయడంలో అంతర్యమేమిటని ప్రశ్నించాయి.

# పాకిస్థాన్‌లో భారీ వర్షాలు

- గత నెల 26 నుంచి పాక్ అంతటా కుండపోత వర్షా లు
- ఆకస్మిక వరదల కారణంగా సుమారు 116 మంది మృతి
- 253 మంది వరకు గాయపడ్డారన్న ఎన్‌డీఎంఏ
- తూర్పు పంజాబ్ ప్రావిన్స్ లో అత్యధికంగా 44 మంది మృతి



జూన్ 26 నుంచి పాకిస్థాన్ అంతటా కురుస్తున్న కుండపోత వర్షాలు, ఆకస్మిక వరదల కారణంగా సుమారు 116 మంది మృతిచెందారని, 253 మంది వరకు గాయపడ్డారని ఆ దేశ జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ (ఎన్డీఎంఏ) తెలిపింది. ఎన్‌డీఎంఏ తాజా నివేదిక ప్రకారం, వర్ష సంబంధిత సంఘటనల కారణంగా గత 24 గంటల్లో మరో ఐదుగురు మరణించారు, 41 మంది గాయపడ్డారు. తూర్పు పంజాబ్ ప్రావిన్స్ లో అత్యధికంగా 44 మంది చనిపోయారు. ఆ తరువాత వాయువ్య ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్ లో 37, దక్షిణ సింధ్ ప్రావిన్స్ లో 18, నైరుతి బలూచిస్థాన్ ప్రావిన్స్ లో 16 మంది మృతిచెందారు. కాగా, రాజధాని ఇస్లామాబాద్ ప్రాంతంలో ఎటువంటి ప్రాణనష్టం జరగలేదని ఎన్‌డీఎంఏ వెల్లడిరచింది. రేపటి (గురువారం) వరకు భారీ వర్షాలు కొనసాగే అవకాశం ఉన్నందున పంజాబ్, ఖైబర్ పఖ్తుంఖ్వా, బలూచిస్థాన్ ప్రావిన్సుల లో ఆకస్మిక వరదలు సంభవించే అవకాశం ఉందని హెచ్చరిస్తూ ఏజెన్సీ వాతావరణ హెచ్చరిక జారీ చేసిందని జిన్హువా వార్తా సంస్థ తెలిపింది. ఇక, పాకిస్థాన్‌లో వర్షాకాలం జూన్ నుంచి సెప్టెంబర్ వరకు ఉంటుంది. ప్రతి యేటా భారీ వర్షాల కారణంగా వరదలు, కొండచరియలు విరిగిపడటం వంటి పాకిస్థాన్‌లో వర్షాకాలం జూన్ నుంచి సెప్టెంబర్ వరకు ఉంటుంది. ప్రతి యేటా భారీ వర్షాల కారణంగా వరదలు, కొండచరియలు విరిగిపడటం ప్రకృతి విపత్తు చర్యల కారణంగా భారీగానే ప్రాణనష్టం సంభవిస్తోంది.





# 26 మందిని చంపి సంబరాలు చేసుకున్న ఉగ్రవాదులు

- దాడి అనంతరం గాల్లోకి కాల్పులు జరిపి సంబరాలు
- పహల్గాం దాడిపై ప్రత్యక్ష సాక్షి
- దర్యాప్తులో తాజాగా కీలక విషయాలు

ఏప్రిల్ 22న పహల్గాంలో ఉగ్రదాడి జరిగిన విషయం తెలిసిందే. మినీస్విట్జర్లాండ్‌గా పేరొందిన బైసరాన్ వ్యాలీలో ప్రకృతి అందాలను ఆస్వాదిస్తున్న పర్యాటకులపై సమీపంలోని అడవిలో నుంచి వచ్చిన ఉగ్రవాదులు విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 26 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనపై దేశ వ్యాప్తంగా ఆగ్రహావేశాలు వ్యక్తమయ్యాయి. మరోవైపు ఈ పాశవిక దాడికి పాల్పడిన ముష్కరుల కోసం దర్యాప్తు బృందాలు గాలింపు కొనసాగిస్తున్నాయి. ఇక ఈ ఉగ్రదాడిపై జాతీయ దర్యాప్తు సంస్థ ఎన్ఐఏ దర్యాప్తు చేస్తోంది. ఈ దర్యాప్తులో తాజాగా కీలక విషయాలు వెల్లడయ్యాయి. కేసు దర్యాప్తులో భాగంగా ఎన్ఐఏ అధికారులు స్థానికులను, ప్రత్యక్ష సాక్షులను విచారిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో పహల్గాం మారణహోమాన్ని కళ్లారా చూసిన ఓ ప్రత్యక్ష సాక్షి దర్యాప్తులో సంచలన విషయాలను వెల్లడిరచినట్లు ఎన్ఐఏ వర్గాలు తాజాగా తెలిపాయి. బైసరాన్ వ్యాలీలో 26 మందిని పొట్టనపెట్టుకున్న ఉగ్రవాదులు.. దాడి అనంతరం గాల్లోకి కాల్పులు జరిపి సంబరాలు చేసుకున్నట్లు వెల్లడిరచారు. ఒక వర్గాన్ని మాత్రమే టార్గెట్ చేసి దాడి చేసినట్లు ప్రత్యక్ష సాక్షి పేర్కొన్నారు. అంతేకాకుండా పలు కీలక విషయాలు కూడా దర్యాప్తు అధికారులకు చెప్పినట్లు ఎన్ఐఏ వర్గాల ద్వారా తెలిసింది.





# తల్లిదండ్రులకు ఆధార్ బిగ్ అప్డేట్

- వెంటనే ఇలా చేయకపోతే మీ పిల్లల ఆధార్ రద్దవుతుంది

చిన్నారుల ఆధార్ బయోమెట్రిక్ అప్‌డేషన్‌కు సంబంధించి భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ కీలక అలర్ట్ జారీ చేసింది. చిన్నారికి ఏడేళ్లు వచ్చినా బయోమెట్రిక్ వివరాలు అప్డేట్ చేయకపోయి ఉంటే.. ఆ ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని తల్లిదండ్రులకు, సంరక్షకులకు సూచించింది. ఈ మేరకు కీలక ప్రకటన విడుదల చేసింది. 5 నుండి 7 సంవత్సరాల వయస్సు గల పిల్లల తల్లిదండ్రులు తమ పిల్లలకు ఆధార్ బయోమెట్రిక్‌లను వీలైనంత త్వరగా అప్‌డేట్ చేయాలని భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ రిమైండర్ లో పేర్కొంది. ఆధార్ నమోదు కేంద్రాలలో 7 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలకు బయోమెట్రిక్ నవీకరణలు ఉచితం అని పేర్కొంది. అయితే, 7 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉన్న పిల్లలకు అప్డేషన్ ప్రక్రియ ఆలస్యం అయితే.. ఆధార్ నంబర్‌ను రద్దు చేయవచ్చు లేదా.. ఆలస్యమైన అప్డేషన్లకు రూ.100 రుసుము వర్తిస్తుంది.

**ఈ అప్డేషన్ ఎందుకు ముఖ్యమైనది?**

"నవీకరించబడిన బయోమెట్రిక్‌తో కూడిన ఆధార్ జీవన సౌలభ్యాన్ని సులభతరం చేస్తుంది.. పాఠశాల అడ్మిషన్లు, ప్రవేశ పరీక్షలకు నమోదు చేసుకోవడం, స్కాలర్‌షిప్‌ల ప్రయోజనాలను పొందడం, (డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్) పథకాలు లాంటి మొదలైన సేవలను పొందేందుకు ఆధార్ అప్డేట్ గా ఉండటం ముఖ్యం.. ఏడేళ్లు దాటిన బయోమెట్రిక్ వివరాలు అప్డేట్ చేయకపోతే.. ఆధారం నంబర్ డీయాక్టివేట్ అవుతుంది.." అని నొక్కి చెప్పింది. తల్లిదండ్రులు/సంరక్షకులు తమ పిల్లలు ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలని సూచించింది.

**ఇది ముందుగా ఎందుకు చేయలేము?..**

"ఐదేళ్ల లోపు పిల్లల ఆధార్ నమోదు కోసం వేలిముద్రలు.. ఐరిస్ బయోమెట్రిక్స్ సేకరించబడవు.. ఎందుకంటే అవి ఆ వయస్సులో పరిపక్వత చెందవు" అని స్పష్టం చేసింది. ఈ ప్రక్రియను క్రమబద్ధీకరించడానికి, పిల్లల ఆధార్‌తో అనుసంధానించబడిన రిజిస్టర్డ్ మొబైల్ నంబర్లకు హెచ్చరికలను పంపడం ప్రారంభించింది.. తల్లిదండ్రులను తప్పనిసరి బయోమెట్రిక్ అప్‌డేట్ పూర్తి చేయాలని కోరింది.

# అస్సలు క్షమించవద్దు

- కేరళ నర్సు చేతిలో హత్యకు గురైన యెమెన్ వ్యక్తి సోదరుడు
- కేరళ నర్సు నిమిష ప్రియ చేతిలో హత్యకు గురైన తలాల్ అబ్దో మెహదీ
- ఈ నేరానికి క్షమాపణ ఉండదన్న మృతుడి సోదరుడు
- ఆమెను ఉరితీయాలని అబ్దేల్‌ఫట్టా మెహదీ డిమాండ్

2017లో కేరళ నర్సు నిమిష ప్రియ చేతిలో హత్యకు గురైన యజమాని తలాల్ అబ్దో మెహదీ సోదరుడు అబ్దేల్‌ఫట్టా మెహదీ, ఈ నేరానికి క్షమాపణ ఉండదని నొక్కి చెప్పారు. నిమిష ప్రియను ఉరితీయాలని ఆయన అన్నారు. దోషిగా తేలిన నిమిషను భారతీయ మీడియా బాధితురాలిగా చిత్రీకరించడం పట్ల తన కుటుంబం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్లు అబ్దేల్‌ఫట్టా పేర్కొన్నారు. కాగా, నిమిషప్రియకు బుధవారం ఉరిశిక్ష అమలు చేయాల్సి ఉంది. కానీ బహుముఖ చర్చల కారణంగా ఆమె ఉరిశిక్షను నిలిపివేశారు. సౌదీ అరేబియాలోని ఏజెన్సీలతో పాటు భారత ప్రభుత్వం పూర్తి మద్దతు, యెమెన్‌లోని షూరా కౌన్సిల్‌లోని ఒక స్నేహితుడిని మధ్యవర్తిత్వం కోసం సంప్రదించిన గ్రాండ్ ముఫ్తీ అబూబకర్ ముస్లియార్ మతపరమైన జోక్యం ఫలితంగా తదుపరి ఆదేశాలు వచ్చే వరకు ఉరిశిక్షను వాయిదా వేయాలనే నిర్ణయం తీసుకున్నారు. ఇదిలాఉంటే... నిమిష ప్రియను క్షమించగలిగేది మృతుడి కుటుంబమే. అయితే, ఆయన కుటుంబంలో అభిప్రాయ భేదాలు తలెత్తడంతో అధికారులతో పాటు, చర్చలలో పాల్గొన్న మతపరమైన వ్యక్తులు ఈ సమస్యను పరిష్కరించడానికి తమ శాయశక్తులా ప్రయత్నిస్తున్నారు. అటు, కేరళ బిలియనీర్ ఎంఏ యూసుఫ్ అలీ కూడా ఈ విషయంలో అవసరమైన ఆర్థిక సహాయం అందించడానికి తన సంసిద్ధతను వ్యక్తం చేశారు.



# మట్టికుండలో నీటిని తాగితే.. ఈ సమస్యలన్నీ పరార్..!



ఎండలు పెరగడం వల్ల చాలా మంది నీటిని తాగడానికి ఇష్టపడుతూ ఉంటారు. ముఖ్యంగా నీరు తాగడం వల్ల ఎండాకాలం మన శరీరానికి ఎన్నో లాభాలు సైతం ఉన్నాయి.ముఖ్యంగా కుండలోని నీరు తాగడం వల్ల మరిన్ని లాభాలు ఉన్నాయని తెలుస్తోంది. మట్టి కుండలలో ఉంచినటువంటి నీటిని తాగడం అనేది మన భారతీయ సాంప్రదాయ పద్ధతులలో ఒకటిగా చెప్పవచ్చు.. ఇది సింధు నాగరికత కాలం నుంచి ఇప్పటికి కూడా కొనసాగుతూనే ఉంది..మట్టి కుండలోని నీరు తాగడం వల్ల ఆరోగ్య ప్రయోజనాల గురించి చూద్దాం. మట్టి పాత్రలోని నీటిలో ఎక్కువగా ఖనిజాలు పుష్కలంగా లభిస్తాయి. ఇందులోని నీరు కూడా సహజంగానే ఫిల్టర్ చేస్తుంది.. ఇందులో పోరిస్ లక్షణాలు కూడా పుష్కలంగా ఉంటాయి.. దీనివల్ల కలుషితమైన మలినాలను కూడా తొలగిస్తుంది.వీటిని తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా కూడా ఉంటారు. కుండలలోని నీరు సహజంగానే చల్లగా ఉంటుంది. ఫ్రిజ్లో నీళ్ళు తాగడం వల్ల ఎక్కువగా సమస్యలు ఎదురవుతాయి. అందుకే కుండలోని నీరు తాగడం మంచిది అంటూ నిపుణులు సైతం ఎన్నోసార్లు తెలియజేస్తూ ఉంటారు. ఫ్రిజ్లో నీరు తాగడం వల్ల శరీరంలో వేడి ఎక్కువవుతుంది. అందుకే కుండలో నీరు తాగడం వల్ల వేడి తగ్గేలా చేస్తుంది. కుండలోని నీరు తాగడం వల్ల.. జీర్ణ సమస్యలు కూడా దూరమవుతాయి.. మట్టి కుండలు వాడడం వల్ల పర్యావరణానికి కూడా ఎలాంటి నష్టం కలగదు.. మట్టికుండలకు ఉండేటువంటి చిన్న చిన్న కణాల ద్వారా గాలి కుండలోపలికి వెళ్లి అక్కడ ఉండి నీరుని చల్లబరుస్తుందట. మెటబాలిజం సమస్యతో ఇబ్బంది పడేవారు ఎక్కువగా బరువు పెరుగుతారు. దీని వల్ల జీర్ణక్రియ కూడా సరిగ్గా జరగదు.. అలాంటివారికి కుండనీరు చాలా మంచిదని చెప్పవచ్చు. కుండలోని నీటిలో ఎక్కువగా ఖనిజాలు ఉండడం వల్ల ఈ నీరుని తాగితే గాయాలు త్వరగా మానిపోతాయి.. కుండలోని నీటిని తాగడం వల్ల గొంతులో ఎలాంటి సమస్యలు ఉన్న తగ్గిపోతాయి.. అందుచేతనే వర్షాకాలంలో చలికాలంలో అయినా సరే కుండలో నీటిని తాగడం మంచిదని నిపుణులు సైతం తెలియజేస్తూ ఉంటారు



# నల్లగోధుమలతో ఆరోగ్యం భేష్..!

2మన చుట్టూ పెరిగేటువంటి వాటిలో గోధుమలు కూడా ఒకటి.. గోధుమపిండితో తినే వంటకాలు ఎక్కువగా ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి.. మైదా పిండితో పోల్చినప్పుడు గోధుమలు తయారుచేసిన పదార్థాలు తొందరగా జీర్ణం అవుతాయి..అందరికీ గోధుమలు అంటే కచ్చితంగా బ్రౌన్ కలర్ గోధుమలు మాత్రమే తెలుస్తూ ఉంటాయి.. గోధుమలలో నలుపు రంగు గోధుమలు కూడా ఉంటాయి.. సాధారణంగా గోధుమల రేటుతో పోలిస్తే బ్లాక్ గోధుమలు నాలుగు రెట్లు అధికంగా ఉంటుందట. ఈ పంట వల్ల రైతులకు కూడా మంచి లాభం వస్తుందట.. అయితే మరి ఈ బ్లాక్ గోధుమల వల్ల ఆరోగ్య ప్రయోజనాలను ఇప్పుడు చూద్దాం..డయాబెటిస్తో ఇబ్బంది పడేవారు ఈ నల్ల గోధుమలు చాలా అద్భుతంగా పనిచేస్తాయి.. వైట్ రైస్ కు బదులుగా గోధుమ రొట్టెలను తయారు చేసుకొని తినడం వల్ల రక్తంలో ఉండేటువంటి చక్కెర స్థాయిలు తగ్గిపోతాయి.. నల్ల గోధుమలలో ఐరన్ ఎక్కువగా లభిస్తుంది. ఇది రక్తహీనతతో ఇబ్బంది పడేవారికి నల్ల గోధుమలు దివ్య ఔషధంగా పనిచేస్తాయి. వీటితో తయారు చేసేటువంటివి తరచూ తింటూ ఉండడం వల్ల గుండె సంబంధిత సమస్యలు కూడా దూరమవుతాయి. నల్ల గోధుమలలో ఎక్కువగా ఫైబర్ కంటెంట్ ఉంటుంది. దీనివల్ల త్వరగా జీర్ణం కూడా అవుతుందట. ఒత్తిడి డిప్రెషన్ వంటి సమస్యలకు కూడా నల్లటి గోధుమలు చెక్ పెడతాయి.. అధిక బరువుతో ఇబ్బంది పడుతున్న వారికి ఈ నల్ల గోధుమలు బెస్ట్ ఆప్షన్ ప్రతిరోజు వీటి ద్వారా చేసేటువంటివి తినడం వల్ల త్వరగా బరువు తగ్గుతారు. ఈ నల్ల గోధుమలు వేల సంవత్సరాల క్రితమే సాగు చేశారు ఇందులో ఎక్కువగా ప్రోటీన్స్ ,విటమిన్స్, ఖనిజాలు, ఐరన్ ,పొటాషియం, కాఫర్ వంటివి పుష్కలంగా లభిస్తాయి.. సాధారణ గోధుమలతో పోలిస్తే ఇందులో ఎక్కువగా పోషకాలు కలిగి ఉంటాయట. నల్ల గోధుమలు క్యాన్సర్ ను కూడా నయం చేయగలిగిన సామర్థ్యం కలిగి ఉంటుంది.. నల్ల గోధుమలతో తయారు చేసేటువంటి వాటిని కనీసం వారంలో రెండు సార్లు తింటే ఎంత ఆరోగ్యంగా ఉండవచ్చట.

# రాత్రి మిగిలిపోయిన ఆహారం తింటున్నారా..?

కొంతమంది రాత్రి మిగిలిపోయిన ఆహారాలను ఫ్రిడ్జ్‌లో పెట్టి ఉదయాన్నే మళ్లీ వేడిచేసి తింటారు. డబ్బులు ఆదా చేయడానికి, ఆహారపదార్థాలను వేస్ట్ చేయకూడదనే వీరి ఆలోచన బాగానే ఉంది. కానీ ప్రతి ఆహారం ఇలా తినడం వల్ల తర్వాత ఆస్పత్రి బిల్లు చెల్లించలేక అవస్థపడాల్సి ఉంటుంది. ఎందుకంటే కొన్ని మిగిలిపోయిన ఆహారాలు చాలా ప్రమాదకరం. ఇవి బ్యాక్టీరియాతో సంబంధం కలిగి ఉంటాయి. వీటిని సరిగ్గా స్టోర్ చేయకపోతే లేదా సరిగ్గా వేడి చేయకపోతే ఫుడ్ పాయిజనింగ్‌కు గురయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.ఒక్కోసారి ఇది ప్రాణాంతకంగా మారుతుంది. బాక్టీరియా వంటశాలలతో పాటు ప్రతిచోటా ఉంటాయి. ఇది తేమ, ఉష్ణోగ్రతతో వేగంగా వృద్ధి చెందుతుంది.



20 నిమిషాల్లో సంఖ్య రెట్టింపు అవుతుంది. అందుకే మిగిలిన ఆహారాన్ని వీలైనంత త్వరగా దాదాపు రెండు గంటలలోపు ఫ్రిజ్ లేదా ఫ్రీజర్‌లో ఉంచడం ముఖ్యం. అలాగే మిగిలి పోయిన ఆహారం గాలి చొరబడని ప్లాస్టిక్ డబ్బాలో పెట్టాలి. దీనివల్ల దానికి గాలి తగలకుండా ఉంటుంది. దీంతో బ్యాక్టీరియా పెరగకుండా ఉంటుంది. మీ ఫ్రిజ్‌ను సున్నా నుంచి ఐదు డిగ్రీల టెంపరేచర్ మధ్య ఉంచండి. ఎందుకంటే ఈ ఉష్ణోగ్రత మిగిలిపోయిన ఆహారంలో బ్యాక్టీరియా పెరగకుండా నిరోధిస్తుంది. ఫ్రిడ్జ్‌లో పెట్టిన మిగిలిపోయిన ఆహారాన్ని రెండు రోజుల్లోపు తినాలి. తర్వాత హానికరమైన బ్యాక్టీరియా పెరగడానికి సమయం లభిస్తుంది. వాస్తవానికి లిస్టెరియా వంటి జెర్మ్స్ రిఫ్రిజిరేటర్ ఉష్ణోగ్రతలో కూడా పెరుగుతాయి. రెండు రోజులు దాటితే మరింత పెరిగే అవకాశం ఉంది. మీరు మిగిలిపోయిన ఆహారాన్ని ఒకటి కంటే ఎక్కువసార్లు వేడి చేయకూడదు. ఆహారాన్ని వేడి చేసి చల్లబరిచినప్పుడల్లా హానికరమైన బ్యాక్టీరియా పెరగడానికి అవకాశం ఉంటుంది. మీరు మిగిలిపోయిన ఆహారాన్ని మళ్లీ వేడి చేసినప్పుడు బ్యాక్టీరియాను చంపడం కష్టమవుతుంది.

# తిన్న వెంటనే కడుపులో నొప్పిగా ఉందా..?

ప్రస్తుతం మనం తీసుకుంటున్న ఆహారం, జీవన శైలి కారణంగా అనేక అనారోగ్య సమస్యలు మన చుట్టుముడుతున్నాయి. అందువలన ఆరోగ్యం విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలని చెబుతున్నారు పెద్దవారు.అయితే చాలా మందికి అన్నం తిన్న వెంటనే కడుపులో నొప్పి, తిమ్మిరి లాంటి సమస్యలు వస్తుంటాయి. కానీ ఇది మామూలు అన్నట్లే వదిలేస్తారు. కానీ ఇలాంటి లక్షణాలు కనిపిస్తే అస్సలే నెగ్లెట్ చేయకూడదు అంటున్నారు వైద్యులు. వెంటనే వైద్యుడిని సంప్రదించాలంట. తిన్న తర్వాత కడుపు నొప్పి రావడానికి అల్సర్ ఒక కారణం కావచ్చునంట. దీని వలన తిన్న తర్వాత కడుపులో నొప్పి వస్తుంది. అంతే కాకుండా సరైన టైమ్‌కి ఫుడ్ తినకపోవడం వలన కూడా ఈ నొప్పి వస్తుంది. కడుపు సంబంధిత వ్యాధులలో ఇదొక్కటి. దీని వలన పేగులలో ఇబ్బంది ఏర్పడుతుంది. ఈ రకమైన నొప్పి వస్తే



ఎక్కువగా మసాలా ఫుడ్ తినకుండా ఉండాలంట. అంతే కాకుండా ఫుడ్ పాయిజనింగ్ వల్ల కూడా తిన్న తర్వాత కడుపు నొప్పి, తిమ్మిరి లాంటి సమస్యలు వస్తాయి. దీనికి సరైన సమయంలో చికిత్స అందించకపోతే ఇది చాలా తీవ్రంగా మారే అవకాశం ఉంటుదంట. అలాగే పెద్ద పేగులో ఏవైనా సమస్యలు ఉన్నా, తిన్న తర్వాత కడుపు నొప్పి రావడం జరుగుతుందంట. అందువలన ఈ నొప్పి కంటిన్యూగా వస్తుంటే వైద్యుడిని సంప్రదించాలి అంటున్నారు నిపుణులు.



# ఈ వ్యాధులను తరిమికొట్టే సీతాఫలం..

సీతాఫలాన్ని ఆంగ్లంలో ''కస్టర్డ్ యాపిల్'' అంటారు . ఇది అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉన్న భారత ఉపఖండంలో ప్రసిద్ధి చెందిన పండు. సీతాఫలం మాత్రమే కాదు, దాని ఆకులు కూడా చాలా ప్రయోజనాలను కలిగి ఉన్నాయి. దీని ఆకులను ముఖ్యంగా ఆయుర్వేదంలో చాలా ఉపయోగకరంగా భావిస్తారు. ఎందుకంటే ఇది అనేక ఆరోగ్య సమస్యలను నయం చేస్తుంది. మీరు సీతాఫలం ఆకులను జ్యూస్, డికాక్షన్ లేదా టీ రూపంలో తీసుకోవచ్చు. ఇది శరీరానికి అనేక పోషకాలను అందిస్తుంది. మీరు అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. సీతాఫలం ఆకులు మన ఆరోగ్యానికి ఎంతగానో ఉపయోగపడతాయో తెలుసుకుందాం. సీతాఫలం ఆరోగ్య ప్రయోజనాలు: సీతాఫలం ఆకుల్లో ఎన్నో పోషకాలు ఉన్నాయని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. ఇందులో విటమిన్ ఎ, విటమిన్ బి, విటమిన్ సి, ఐరన్, ఫైబర్, కాల్షియం కూడా ఉన్నాయి. ఇందులో చాలా యాంటీ ఆక్సిడెంట్ ఎలిమెంట్స్ కూడా ఉన్నాయి. ఇవి శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌తో పోరాడటానికి, శరీరాన్ని అనేక వ్యాధుల నుండి దూరంగా ఉంచడంలో సహాయపడతాయి. శరీరంలో వాపు, నొప్పి నుండి ఉపశమనాన్ని అందించే యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు కూడా ఇందులో ఉన్నాయి.డయేరియా సమస్య నుండి ఉపశమనం:సీతాఫలం ఆకులను తీసుకోవడం వల్ల అనేక పొట్ట సంబంధిత సమస్యలు నయమవుతాయి. సీతాఫలంలో టానిన్ అనే ఎంజైమ్ ఉంటుంది. ఇది అతిసారాన్ని నియంత్రించడంలో సహాయపడుతుంది. అలాగే ఈ ఆకులో ఉండే పీచు అజీర్ణ సమస్య నుండి ఉపశమనం కలిగిస్తుంది. గ్యాస్ ఎసిడిటీ వంటి సమస్యలను తగ్గించడంలో ప్రభావవంతంగా పనిచేస్తుంది. అధిక రక్తపోటు సమస్య నుండి ఉపశమనం: సీతాఫలం ఆకుల్లో పొటాషియం, మెగ్నీషియం వంటి పోషకాలు ఉంటాయి. ఇది అధిక రక్తపోటు సమస్య నుండి ఉపశమనం కలిగిస్తుంది. అలాగే సీతాఫలం ఆకులను తీసుకోవడం వల్ల శరీరంలో శక్తి పెరుగుతుంది.

# మూర్ఛ అనేది ఒక తరం నుంచి మరొక తరానికి వ్యాపిస్తుందా..!

గ్రామీణ ప్రాంతాల్లో మూర్ఛ వ్యాధి విషయంలో ఇప్పటికీ అవగాహన కొరవడిరది. ఈ సమస్యతో బాధపడుతున్నవారు ఎంత ఇబ్బందిపడుతున్నప్పటికీ నాటువైద్యా న్ని ఆశ్రయిస్తారు కానీ మంచి హాస్పిటల్‌కు తీసుకెళ్లరు. మూర్ఛ అనేది మెదడు సంబంధించిన ఒక వ్యాధి. మెదడు పనితీరులో ఆటంకం కారణంగా ఈ సమస్య వస్తుందని వైద్యులు చెబుతు న్నారు. చాలా సందర్భాలలో మూర్ఛ సమస్య జన్యుపరమైన కారణాల వల్ల సంభవిస్తుంది. అంటే ఈ వ్యాధి ఒక తరం నుంచి మరొక తరానికి సంక్రమిస్తుంది కానీ చాలా మందికి దీని గురించి తెలియదు. కొన్నిసార్లు మూర్ఛ పేషెంట్లను హాస్పిటల్‌కు తీసుకెళ్లినా ట్రీట్‌మెంట్ చివరివరకు కొనసాగించ రు. చికిత్స మధ్యలోనే వదిలేస్తారు. దీని కారణంగా వ్యాధి మరింత తీవ్రమవుతుంది. కానీ సమయానికి చికిత్స అందిస్తే 80 నుంచి 90 శాతం మూర్ఛ రోగులలో ఈ వ్యాధి కంట్రోల్ అవుతుం ది. ఒక వ్యక్తి ఆకస్మిక మూర్ఛ అనుభవిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించాలని గుర్తుంచుకోండి. జన్యుపరమైన కారణాల వల్ల మూర్ఛ వస్తుందని డాక్టర్లు చెబుతున్నారు. దాదాపు 70% మూర్ఛ కేసులు జన్యుపరమైన కారణాలతో సంబంధం కలిగి ఉంటాయి. ఇటీవల ప్రచురించిన పరిశోధన ప్రకారం శరీరంలో ఉన్న 977 జన్యువులు మూర్ఛకు సంబంధించినవి. ఈ జన్యువులను ఫినోటైప్ ఆధారంగా 4 వర్గాలుగా విభజించారు. మూర్ఛ జన్యువులుగా పరిగణించబడే 84 జన్యువులు ఎపిలెప్సీ సింద్రోమ్‌కు కారణమవుతాయి. తల్లిదండ్రులకు మూర్ఛ సమస్య ఉంటే అది పిల్లలలో కూడా సంభవించే ప్రమాదం ఉంది. ఈ వ్యాధితో బాధపడుతున్న తల్లిదండ్రులు తమ పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి.



తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక

# పరుగులు... వికెట్లు తీయడంలో భారత్–ఇంగ్లాండ్ ధీరులు..

భారత్, ఇంగ్లాండ్ మధ్య జరుగుతున్న టెస్ట్ సిరీస్‌లో మూడు మ్యాచ్‌లు ముగిశాయి. ఈ మూడు మ్యాచ్‌లలోనూ అనేక ఉత్కంఠభరితమైన మలుపులు కనిపించాయి. ప్రస్తుతం, సిరీస్‌లో ఇంగ్లాండ్ 21 ఆధిక్యంలో ఉంది. ప్రస్తుతం, సిరీస్‌లో ఇంగ్లాండ్ 21 ఆధిక్యంలో ఉంది. సిరీస్‌లో అత్యధిక పరుగులు సాధించిన బ్యాట్స్‌మెన్‌గా భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ నిలిచాడు. ఇప్పటివరకు అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ మహ్మద్ సిరాజ్. అతను ఇప్పటివరకు 13 వికెట్లు పడగొట్టాడు. ఇంకా రెండు మ్యాచ్‌లు మిగిలి ఉన్నాయి. మొదటి రెండు టెస్టుల్లో పరుగుల వర్షం కురిసింది. కానీ లార్డ్స్ టెస్ట్‌కు వచ్చేసరికి భారత జట్టు ఐదవ రోజు ఒక్కో పరుగు కోసం పోరాడాల్సి వచ్చింది. ఈ సిరీస్‌లో అత్యధిక పరుగులు సాధించిన టాప్5 బ్యాట్స్‌మెన్‌లలో నలుగురు భారత ఆటగాళ్లే ఉండటం విశేషం. అలాగే, అత్యధిక వికెట్లు తీసిన టాప్2 బౌలర్లు కూడా భారతీయులే. భారత్‌ఇంగ్లాండ్ సిరీస్‌లో అత్యధిక పరుగులు సాధించిన బ్యాట్స్‌మెన్‌గా భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ నిలిచాడు. ఇప్పటివరకు అతను 6 ఇన్నింగ్స్‌లలో 101.17 సగటుతో 607 పరుగులు చేశాడు. ఈ 6 ఇన్నింగ్స్‌లలో గిల్ బ్యాట్ నుంచి మూడు సెంచరీలు వచ్చాయి. రెండో స్థానంలో భారత బ్యాట్స్‌మెన్ రిషబ్ పంత్ ఉన్నాడు. అతను రెండు సెంచరీలు, రెండు హాఫ్ సెంచరీలు సహా 425 పరుగులు సాధించాడు. ఇంగ్లాండ్ తరపున అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా జామీ స్మిత్ నిలిచాడు, అతను ఇప్పటివరకు 415 పరుగులు చేశాడు. అత్యధిక పరుగులు చేసిన బ్యాట్స్‌మెన్‌ల జాబితాలో నాలుగో స్థానంలో కేఎల్ రాహుల్ (375), ఐదో స్థానంలో రవీంద్ర జడేజా (327) ఉన్నారు. ఇక టెస్ట్ సిరీస్‌లో ఇప్పటివరకు అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ మహ్మద్ సిరాజ్. అతను ఇప్పటివరకు 13 వికెట్లు పడగొట్టాడు. 12 వికెట్లతో రెండో స్థానంలో జస్ప్రీత్ బుమ్రా ఉన్నాడు. బుమ్రా బౌలింగ్ సగటు సిరాజ్ కంటే చాలా మెరుగ్గా ఉంది. ఈ సిరీస్‌లో ఇంగ్లాండ్ తరపున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ బెన్ స్టోక్స్, అతను 11 వికెట్లు పడగొట్టాడు. నాల్గో, ఐదో స్థానాలలో ఆకాశ్‌దీప్, జోష్‌టంగ్ ఉన్నారు. వీరిద్దరూ కూడా 11 వికెట్లు తీశారు.

# 2028 ఒలింపిక్స్ క్రికెట్ షెడ్యూల్ విడుదల


**జూలై 12 నుంచి 29 వరకు మ్యాచ్‌లు**

క్రికెట్‌కు లాస్ ఏంజెల్స్ ఒలింపిక్స్‌లో చోటు కల్పించిన నిర్వాహకులు.. జెంటిల్మన్ గేమ్‌కు సంబంధించిన షెడ్యూల్‌ను మంగళవారం ప్రకటించారు. 2028 జూలై 12న క్రికెట్ మ్యాచ్‌లు టీ20 ఫార్మాట్లో మొదలవుతాయి. జూలై 20, 29 తేదీల్లో మెడల్ మ్యాచ్‌లు జరుగుతాయి. పురుషులు, మహిళల విభాగాల నుంచి మొత్తం 12 జట్లు స్వర్ణ, రజత, కాంస్య పతకాల కోసం పోటీపడతాయి. మ్యాచ్‌లన్నీ లాస్ ఏంజెల్స్‌కు 50 కిలోమీటర్ల దూరంలోని పొమెనా నగరంలో జరుగుతాయి. తొలిసారి, చివరిసారిగా 1900 పారిస్ ఒలింపిక్స్‌లో క్రికెట్ పోటీలు జరిగాయి. ఆ క్రీడల్లో రెండు జట్లు మాత్రమే పోటీపడ్డ రెండ్రోజుల మ్యాచ్‌లో బ్రిటన్‌ను ఓడిరచి ఫ్రాన్స్ స్వర్ణం గెలిచింది. మళ్లీ ఇన్నేళ్ల తర్వాత జెంటిల్మన్ గేమ్‌కు విశ్వక్రీడల్లో ప్రాతినిధ్యం దక్కింది. 2028 ఒలింపిక్స్‌లో క్రికెట్‌తో పాటు బేస్‌బాల్/సాఫ్టబాల్, ఫ్లాగ్ ఫుట్‌బాల్, లాక్రోస్ (సిక్సెస్), స్క్వాష్ క్రీడలకు కూడా అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ (ఐఓసీ) ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే.







# ఫార్వర్డ్స్ రాణించినా.. భారత ఏ జట్టుకు షాకిచ్చిన ఇంగ్లండ్

యూరప్ పర్యటనను విజయంతో ఆరంభించిన భారత హాకీ 'ఏ' జట్టుకు వరుసగా రెండో ఓటమి ఎదురైంది. మంగళవారం ఆద్యంతం ఉత్కంఠగా జరిగిన మ్యాచ్‌లో ఇంగ్లండ్ చేతిలో 23తో ఓటమి పాలైంది యంగ్ ఇండియా. ఫార్వర్డు ఆటగాళ్లు మణిందర్ సింగ్, ఉత్తమ్ సింగ్ చెరో గోల్‌తో ప్రత్యర్థిని కంగారెత్తించారు. కానీ, ఆఖర్లో ఇంగ్లండ్ ప్లేయర్లు దూకుడుగా ఆడి నిర్ణయాత్మక గోల్ సాధించారు. దాంతో, యువ భారత జట్టుకు షాక్ తప్పలేదు. 'యూరప్ పర్యటన ఆరంభంలో మేము మూడు అద్భుత విజయాలు సాధించాం. కానీ, వరుసగా రెండు ఓటములు ఎదురయ్యాయి. టోర్నీ జరుగుతున్న కొద్దీ మాకు కఠినమైన ప్రత్యర్థులు ఎదురవుతారనే విషయం మాకు తెలుసు. ఇకపై ఒక్కో మ్యాచ్ గెలవడంపై దృష్టి పెడుతాం. తదుపరి మూడు మ్యాచులు ఆడాల్సి ఉంది. రెండు బలమైన జట్లను ఢీకొనబోతున్నాం' అని ఇంగ్లండ్‌పై ఓటమి అనంతరం కోచ్ శివేంద్ర సింగ్ వెల్లడిరచాడు. గురువారం బెల్జియంతో, జూలై 18న నెదర్లాండ్స్‌తో భారత ఏ జట్టు తలపడనుంది.

# శ్రీలంక క్రికెట్ లెజెండ్ సనత్ జయసూర్య భార్యతో ఏకంగా ప్రైవేట్ వీడియో లీక్..!

**మూడు పెళ్లిళ్లు.. అన్నీ ఫెయిల్యూర్‌లు..**

శ్రీలంక క్రికెట్ లెజెండ్ సనత్ జయసూర్య వ్యక్తిగత జీవితంలో ఎన్నో కష్టాలను ఎదుర్కొన్నారు. మూడు పెళ్లిళ్లు విఫలమవ్వడం, మూడో భార్య ప్రైవేట్ వీడియో లీక్ చేశాడని ప్రచారం జరుగుతోంది. జయసూర్య 110 టెస్టుల్లో 6973 పరుగులు, 445 వన్డేల్లో 13430 పరుగులు చేశారు. వన్డేల్లో 28 సెంచరీలు చేసి, అంతర్జాతీయ క్రికెట్‌లో మొత్తం 440 వికెట్లు తీశారు.

శ్రీలంక మాజీ కెప్టెన్, ప్రపంచ క్రికెట్‌లో సంచలనం సృష్టించిన సనత్ జయసూర్య పేరు తెలియని వారుండరు. తన విధ్వంసక బ్యాటింగ్‌తో క్రికెట్ ప్రపంచాన్ని కొత్త పుంతలు తొక్కించాడు. అలాగే, తన స్పిన్ బౌలింగ్‌తో ఎన్నో కీలక వికెట్లు తీసి జట్టుకు విజయాలు అందించాడు. 1996లో శ్రీలంక ప్రపంచ కప్ గెలవడంలో కీలక పాత్ర పోషించాడు. అయితే, ఆయన క్రికెట్ కెరీర్ ఎంత గొప్పగా ఉందో, ఆయన వ్యక్తిగత జీవితం అంతగా గందరగోళంగా ఉంది. 56 ఏళ్ల జయసూర్య మూడు పెళ్లిళ్లు చేసుకున్నారు. కానీ, ఆ మూడు బంధాలు విఫలమయ్యాయి. ముఖ్యంగా, మూడో భార్యతో ఆయనకు ఎదురైన అనుభవం ఆయన జీవితంలో ఒక వివాదాస్పద అధ్యాయాన్ని మిగిల్చింది. జయసూర్య తొలిసారి 1998లో ఎయిర్ శ్రీలంకలో గ్రౌండ్ హోస్టెస్‌గా పనిచేస్తున్న సుముద్ కరుణానాయకేను పెళ్లి చేసుకున్నారు. కానీ ఈ బంధం కొన్ని నెలల్లోనే తెగిపోయింది. తన క్రికెట్ కెరీర్‌కు ఈ పెళ్లి అడ్డంకిగా మారిందని, తన భార్య తనను వదిలేసిందని జయసూర్య అప్పట్లో మీడియాకు చెప్పాడు. ఈ విడాకుల వల్ల తాను చాలా ఇబ్బందులు పడ్డానని కూడా వెల్లడిరచాడు.









తొలి పెళ్లి విఫలమైన తర్వాత, జయసూర్య 2000లో సాండ్రా డిసిల్వా అనే ఫ్లైట్ అటెండెంట్‌ను రెండో వివాహం చేసుకున్నాడు. ఈ దంపతులకు ముగ్గురు పిల్లలు సావింది, యాలిండి, రోనక్ జన్మించారు. కానీ ఈ బంధం కూడా ఎక్కువ కాలం నిలబడలేదు. 2012లో ఈ ఇద్దరు విడిపోయారు. ఆ సమయంలో జయసూర్యకు మరో మహిళతో అక్రమ సంబంధం ఉందని మీడియాలో వార్తలు వచ్చాయి. రెండో భార్యకు విడాకులు ఇచ్చిన తర్వాత, జయసూర్య నటి, మోడల్ అయిన మలికా సిరిసేనను సీక్రెట్ గా పెళ్లి చేసుకున్నాడు. 2012 ఫిబ్రవరిలో మౌంట్ లావినియాలోని ఓ బౌద్ధ ఆలయంలో వీరి వివాహం జరిగింది. కానీ ఈ బంధం కూడా ఎక్కువ కాలం నిలబడలేదు. జయసూర్యను వదిలేసి మలికా మరో వ్యాపారవేత్తను వివాహం చేసుకుంది. దీంతో జయసూర్య తీవ్ర ఆగ్రహానికి గురైనట్లు సమాచారం. 2017లో జయసూర్య, మలికాల ప్రైవేట్ వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఆ వీడియోను జయసూర్యనే లీక్ చేశాడని అప్పట్లో పెద్ద ఎత్తున ఆరోపణలు వచ్చాయి. ఈ ఘటన జయసూర్య ప్రతిష్టను తీవ్రంగా దెబ్బతీసింది.

వ్యక్తిగత జీవితం ఎలా ఉన్నా, జయసూర్య క్రికెట్ కెరీర్ మాత్రం అద్భుతంగా సాగింది. సనత్ జయసూర్య తన క్రికెట్ కెరీర్‌లో ఎన్నో రికార్డులు సృష్టించారు. 110 టెస్టుల్లో 6973 పరుగులు, 445 వన్డేల్లో 13430 పరుగులు చేశారు. వన్డేల్లో 28 సెంచరీలు చేసి, అంతర్జాతీయ క్రికెట్‌లో మొత్తం 440 వికెట్లు తీశారు. 2011లో క్రికెట్ నుంచి రిటైర్ అయ్యారు. అయితే, ఆయన వ్యక్తిగత జీవితంలో జరిగిన ఈ సంఘటనలు ఆయన లెజెండరీ కెరీర్‌పై ఒక మచ్చలా మిగిలిపోయాయి.

# క్రేజీ బ్యూటీ సమంతకు చిరుతో నటించే అవకాశం చేజారిపోయిందంట..?

మెగాస్టార్ చిరంజీవి గురించి ఎంత చెప్పినా తక్కువే. ఆయన ఎలాంటి సపోర్టు లేకుండా చిత్ర పరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చి, తన స్వయం కృషితో స్టార్‌గా నిలిచారు. ఇక చిరుతో నటించాలని చాలా మంది నటీనటులు అనుకుంటారు. కనీసం ఆయన సినిమాలో చిన్న పాత్ర అయినా సరే చాలా సంతోషంగా చేస్తుంటారు. అయితే టాలీవుడ్ స్టార్, క్రేజీ బ్యూటీ సమంతకు కూడా చిరుతో నటించే అవకాశం వచ్చినట్లే వచ్చి చేజారిపోయిందంట. ఇంతకీ ఆ సినిమా ఏది అంటే? టాలీవుడ్ స్టార్ బ్యూటీ సమంత రూత్ ప్రభు గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. ఈ అమ్మడు ఏమాయ చేశావే అనే లవ్ స్టోరీ మూవీతో తెలుగు వెండితెరకు పరిచయం అయ్యింది. ఈ మూవీలో ఈ అమ్మడు నటనకు ప్రతి ఒక్కరూ ఫిదా అయిపోయారు. జెస్సీ పాత్రలో ఈ ముద్దుగుమ్మ ప్రతి ఒక్క కుర్రకారు మనసు దోచుకుంది. అయితే ఈ మూవీ రిలీజై జూలై18 నాటికి 15 ఏళ్లు పూర్తి చేసుకుంటుంది. ఈ క్రమంలోనే ఈ మూవీకి సంబంధించిన ఓ ఇంట్రెస్టింగ్ న్యూస్ నెట్టింట తెగ వైరల్ అవుతుంది. అది ఏమిటంటే? ఓ ఇంటర్వ్యూలో గౌతమ్ మేనన్ ఏమాయ చేశావే మూవీపై ఆసక్తికర కామెంట్స్ చేసింది. అది ఏమిటంటే? ఈ మూవీలో చిరంజీవి కూడా నటించేవారంట. కానీ కొన్ని కారణాల వలన ఆయన ఈ సినిమాను రిజక్ట్ చేశాడంట.

ఆమె మాట్లాడుతూ.. మొదటగా ఈ సినిమా మహేష్ బాబుతో తీయాలి అనుకున్నాను, అంతే కాకుండా ఈ సినిమాలో గెస్ట్ పాత్రలో చిరంజీవి కనిపించేలా ప్లాన్ చేశాను. క్లైమాక్స్ లో చిరంజీవి హీరోయిన్ పెళ్లి వేరేవాళ్లతో జరుగుతుందని తెలిసి, హీరోని హెలికాప్టర్ లో ఎక్కించుకొని పెళ్లి దగ్గరకు తీసుకెళ్లి హీరో,హీరోయిన్ ని కలుపుతాడు.ఇలా గెస్ట్ రోల్ ప్లాన్ చేశాను. కానీ ఈ మూవీని చిరు రిజక్ట్ చేశాడంట. ఒక వేళ చిరంజీవి ఈ సినిమా చేసి ఉంటే, సమంతకు తన ఫస్ట్ సినిమానే చిరంజీవితో నటించే అవకాశం వచ్చేదని



అంటున్నారు ఈ ముద్దుగుమ్మ ఫ్యాన్స్ . అలా చిరు, సమంత కాంబోలో ఈ సినిమా మిస్సైందంట. ప్రస్తుతం దీనికి సంబంధించిన న్యూస్ నెట్టింట తెగ వైరల్ అవుతుంది. ఇక ఏమాయ చేశావే మూవీ రిలీజై బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. కాగా, ఈ మూవీ రీరిలీజ్ కానుంది. దీంతో అభిమానుల ఆనందం గురించి ఎంత చెప్పినా తక్కువే.

# కుర్రాళ్లను కవ్వించిన నటి గుర్తుందా..?

అప్పట్లో సినిమాల్లో తమ అందచందాలతో ఆకట్టుకున్న హీరోయిన్స్ చాలా మంది ఇప్పుడు కనిపించకుండా పోయారు. ఒకప్పుడు వరుస సినిమాలతో బిజీగా ఉన్న నటీమణులు చాలా మంది ఇప్పుడు సినిమాలకు దూరంగా ఉంటున్నారు. అలాంటి వారిలో ఈ అమ్మడు ఒకరు. ఆమె పేరు అపూర్వ.. సినిమాల్లో క్యారెక్టర్ ఆర్టిస్ట్ లుగా మంచి క్రేజ్ తెచ్చుకున్నవారు చాలా మంది ఉన్నారు. సినిమాలో కనిపించేది కొంత సేపే అయినా చాలా మంది తమ నటనతో ప్రేక్షకులకు దగ్గరవుతూ ఉంటారు. వైవిధ్యమైన పాత్రలు చేస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటూ ఉంటారు. సురేఖ వాణి, హేమలతో పాటు చాలా మంది క్యారెక్టర్ ఆర్టిస్ట్ లుగా మంచి క్రేజ్ తెచ్చుకున్నారు. వారిలో అపూర్వ ఒకరు. నటి అపూర్వ చాలా మందికి తెలిసిన నటే.. అల్లరి సినిమాతో ప్రేక్షకులకు పరిచయం అయ్యింది నటి అపూర్వ. ఆ సినిమాలో ఆమె హీరో తల్లిగా నటించింది. వయసు చిన్నదే అయినప్పటికీ ఆమె అల్లరి నరేష్ తల్లిపాత్రలో నటించి మెప్పించింది. పశ్చిమ గోదావరి జిల్లా, దెందులూరు గ్రామంలో జన్మించింది ఈ నటి. ఇక ఇండస్ట్రీలో ఎన్నో సూపర్ హిట్ సినిమాల్లో నటించింది. వ్యాంప్ పాత్రలు కూడా పోషించింది అపూర్వ. నటనతో పాటూ తన అందంతోనూ ఆకట్టుకుంది అపూర్వ. 'రెడీ' 'సీమటపాకాయ్' 'అఖిల్' 'డేంజర్' 'హరే రామ్' 'సన్ ఆఫ్ సత్యమూర్తి' ఇలా చాలా సినిమాల్లో నటించారు ఈ



యాక్ట్రెస్. ఇక ఇప్పుడు అపూర్వ సినిమాలు తగ్గించారు. ఒకప్పుడు క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా ఫుల్ బిజీగా ఉన్న అపూర్వ ఇప్పుడు అడపాదడపా సినిమాలు చేస్తున్నారు. ప్రస్తుతం ఆమె సోషల్ మీడియతో అభిమానులకు టచ్ లో ఉంటున్నారు. రెగ్యులర్ గా ఫోటోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటున్నారు అపూర్వ. ఆమె ఇప్పుడు ఎలా ఉన్నారో చూడటానికి నెటిజన్స్ గూగుల్ ను తెగ గాలిస్తున్నారు. ఈ క్రమంలోనే ఫోటోలు కొన్ని సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. ఇప్పటికీ తరగని అందంతో అభిమానులను కవ్విస్తున్నారు అపూర్వ.

# సినిమాల్లోకి మరో స్టార్ కిడ్..!

◆ **ఆడిషన్స్‌లోనే అదరగొట్టిన స్టార్ నటుడి కూతురు..**



వీడియో వైరల్ స్టార్ హీరోల, హీరోయిన్ల వారసులు సినిమా ఇండస్ట్రీలోకి అడుగు పెట్టడం సర్వసాధారణమే. ఇప్పుడొక మరో స్టార్ కిడ్ సినిమాల్లోకి వచ్చేందుకు రెడీ అయ్యింది. తండ్రి అడుగు జాడల్లోనే నడుస్తూ హీరోయిన్ గా ఎంట్రీ ఇస్తోంది. తాజాగా ఆమె ఆడిషన్స్ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. సినిమాల్లోకి మరో స్టార్ కిడ్ రాబోతుంది. తండ్రి బాటలోనే పయనిస్తూ నటిగా తనను తాను నిరూపించుకునేందుకు రెడీ అవుతోంది. ఇప్పటికే నటనలో శిక్షణలో తీసుకుంటోన్న ఈ అమ్మాయి సోషల్ మీడియాలోనూ మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ ను సొంతం చేసుకుంది. తన ఫొటోలు, వీడియోలతో నెటిజన్ల మదిని దోచుకుంది. ఇప్పుడు ఏకంగా సిల్వర్ స్క్రీన్ పై కనిపించేందుకు రెడీ అవుతోంది. తాజాగా ఈ బ్యూటీ ఒక ఆడిషన్స్ కు హాజరైంది. దీనిని ఆమె తండ్రి, నటుడు సోషల్ మీడియాలో షేర్ చేసుకుని సంతోషంతో మురిసిపోయాడు.ఈ వీడియో ఇప్పుడు నెట్టింట బాగా వైరలవుతోంది. ఇందులోఆ స్టార్ కిడ్ మరో అమ్మాయితో మాట్లాడుతూ కనిపించింది. దీనిని చూసిన నెటిజన్లు నటుడి కూతురిపై ప్రశంసలు కురిపిస్తున్నారు. సహజంగా నటించిందని, గుడ్ లుకింగ్ అంటూ కాంప్లిమెంట్ ఇచ్చారు. అదే సమయంలో మరికొందరు ఈ క్యూటీ అచ్చం రాధికా ఆప్టే మాదిరిగా ఉందని ప్రశంసలు పొందుతున్నారు. ప్రస్తుతం ఈ వీడియో నెటిజన్లను బాగా ఆకట్టుకుంటోంది. ఇంతకీ ఆ అమ్మాయి మరెవరో కాదు బాలీవుడ్ నటుడు నవాజుద్దీన్ సిద్ధిఖీ కుమార్తె షోరా సిద్ధిఖీ. తాజాగా తన కూతురి ఆడిషన్‌కు సంబంధించిన వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేశాడు నవాజుద్దీన్. అయితే తన పోస్టుకు హ్యాష్‌ట్యాగ్ యాడ్ చేయడంతో షోరా హాలీవుడ్ సినిమాలో యాక్ట్ చేస్తుందేమోనని అభిమానులు, నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. కాగా 15 ఏళ్ల షోరా కొంతకాలంగా నటనలో శిక్షణ తీసుకుంటోంది.

Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala,Dharmasagar, Hanmakonda,506151.Editor:BOLLEPAKA RAJESH.RNI:TELTEL/2023/88710.Contact:9493669669.Email:telanganamuchatlu.in@gmail.com.Website:www.telanganamuchatlu.in